హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 66

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.162	240	270
సూర్యాపేట	రూ.165	220	250
నల్లగొండ	రూ.142	206	234

ఉష్ణోగ్రత గరిష్ఠం 40.0 । కనిష్ఠం 24.4



అధిక సాంద్రతతో దిగుబడి



- సాధారణ సాగుతో పోలిస్తే ఎక్కువ మొక్కలు
- తక్కువ భూమిలో ఎక్కువ విత్తనాలు
- తొలుత ప్రయోగాత్మకంగా 15వేల ఎకరాల్లో సాగు
- ఉమ్మడి జిల్లాలో విస్తీర్ణం పెంచేందుకు దృష్టిసారించిన వ్యవసాయశాఖ
- అధిక దిగుబడులు సాధించడమే లక్ష్యం

నల్లగొండ, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): అధిక సాంద్రత పత్తి సాగుపై ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యవసాయశాఖ దృష్టిసారించింది. ఎక్కువ విత్తనాలు విత్తి, అధిక దిగుబడి సాధించేలా అధిక సాంద్రత పత్తి సాగుకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. ఉమ్మడి జిల్లాలో 15వేల ఎకరాల్లో తొలుత ప్రయోగాత్మక సాగు చేపట్టనున్నారు.

గత ఏడాది నల్లగొండ జిల్లా కంపసాగర్‌లోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో 5వేల ఎకరాల్లో అధిక సాంద్రత పత్తి సాగు చేయగా మంచి ఫలితాలు వచ్చాయి. తక్కువ స్థలంలో ఎక్కువ పత్తి విత్తనాలు వేసి దిగుబడి సాధించడం దీని లక్ష్యం. ఈ పద్ధతిలో మొక్కల మధ్య దూరం తక్కువగా ఉండి ఎక్కువ కాయలు వచ్చేలా యజమాన్య పద్ధతులు పాటిస్తారు. వాస్తవానికి పత్తి సాగులో మొక్కల మధ్య దూరం ఎక్కువగా ఉంటుంది. అయితే అధిక సాంద్రత విధానంలో విత్తనాలు దగ్గర వేసి మొక్కలు

మిగతా 7వ పేజీలో...

యంగ్ ఇండియా రెసిడెన్షియల్

ఈ ఏడాది కష్టమే!



నల్లగొండ జిల్లా కేంద్రంలో శంకుస్థాపనకే పరిమితమైన యంగ్ ఇండియా స్కూల్

- ఇంకా నిర్మాణాలు ప్రారంభంకాని పాఠశాలలు
- స్థలసేకరణ, ఫైనాన్స్ క్లియరెన్స్ దశలోనే పలు స్కూళ్లు
- ఉమ్మడి జిల్లాకు ఇప్పటికే ఏడు పాఠశాలలు మంజూరు
- మరో రెండింటికి హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి
- మిగిలిన మూడూ త్వరలో మంజూరయ్యే అవకాశం

'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మా బ్రాండ్.. పిల్లలందరికీ తారతమ్యాల్లేకుండా అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నాం. ప్రస్తుతానికి నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేస్తూ క్రమేపీ వీటిని మండలస్థాయికి విస్తరిస్తాం.' అని సీఎం రేవంత్‌రెడ్డి మొదలు మంత్రులు, ఎమ్మెల్యేలంతా చెబుతున్న మాట ఇది. అయితే ఈ స్కూళ్లు 2025-26 విద్యాసంవత్సరానికి అందుబాటులోకి వచ్చే అవకాశం లేదు.

● ఆంధ్రజ్యోతిప్రతినిధి, నల్లగొండ

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తూ ఈ స్కూళ్ల గురించి స్వయంగా గొప్పగా చెబుతుంటే విద్యార్థులు, తల్లిదండ్రుల్లో వీటిపై భారీ అంచనాలు పెరిగాయి. ఈ విద్యాసంవత్సరంలో అడ్మిషన్లు ఎలా పొందాలంటూ తల్లిదండ్రులు ఆరా తీస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఈ స్కూళ్లను మంజూరు చేయడంతో పాటు, నిర్మాణాలకు స్థలాలు, నిధుల కేటాయింపులు, శంకుస్థాపనలు జరిగినా ఆర్థిక శాఖ క్లియరెన్స్‌లు రాకపోవడం, టెండర్ల దశ ముగియకపోవడం తదితర కారణాలతో ఒక్క స్కూల్ కూడా నిర్మాణం ప్రారంభం కాలేదు. ఈ పరిస్థితుల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఉమ్మడి జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు అందుబాటులోకి వచ్చే అవకాశం లేదు. ప్రభుత్వం నిర్లిప్తత వహించకుండా ఇప్పటి నుంచైనా వేగంగా పనులు చేపట్టి, వచ్చే విద్యాసంవత్సరానికైనా వీటిని అందుబాటులోకి తీసుకురావాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఉమ్మడి జిల్లాకు ఏడు స్కూళ్లు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇప్పటివరకు ఏడు నియోజకవర్గాలకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు మంజూరయ్యాయి.

● నల్లగొండలో గంధవారిగూడెం వద్ద మెడికల్ కళాశాల వెనకభాగంలో 25ఎకరాల భూమిని అందుకు కేటాయించగా, రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.

● మునుగోడు నియోజకవర్గానికి కేటాయించిన స్కూల్‌ను తొలుత కల్వకుంట్లలో నెలకొల్పాలని నిర్ణయించి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అయితే నియోజకవర్గ కేంద్రంలోనే స్కూల్ ఏర్పాటు చేస్తే సబబుగా ఉంటుందనే ఆలోచనతో తాజాగా, మునుగోడులోని సర్వేనెంబర్లు 75, 78లో ఉన్న ప్రభుత్వ భూమిని అందుకోసం పరిశీలించారు. ఈ భూకేటాయింపులు జరిగాక, టెండర్లు చేపట్టి పనులు ప్రారంభించాలని నిర్ణయించారు.

● తుంగతుర్తి నియోజకవర్గానికి సంబంధించి తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో సర్వేనెంబర్ 98లో 20 ఎకరాల భూమిని కేటాయించగా, ఎమ్మెల్యే మందుల సామేలు ఈ పాఠశాలకు శంకుస్థాపన చేశారు. ఈ స్కూల్ భవన

మిగతా 7వ పేజీలో...



నల్లగొండ మరియరాణి చర్చిలో ప్రార్థనలు చేస్తున్న ఫాదర్లు

భక్తిశ్రద్ధలతో ఈస్టర్

నల్లగొండకల్చరల్, కేతేపల్లి, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): జిల్లాలో మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం క్రైస్తవులు ఈస్టర్ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులు చర్చీల్లో శనివారం అర్ధరాత్రి, ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం సిలువ వేసిన ఏసుక్రీస్తు ఆ తర్వాత సమాధి అవుతారు. సిలువ నుంచి సమాధిలోకి చేరిన మూడో రోజు (ఆదివారం) ఏసుక్రీస్తు సమాధి నుంచి పునరుత్థానం (ప్రాణాలతో బయటకు రావడం) చెందిన సందర్భంగా క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన రోజు. దీనిని క్రైస్తవులు ఈస్టర్‌గా నిర్వహించుకోవడం ఆనవాయితీ.

జిల్లా కేంద్రంలోని తెలుగు బాపిస్టు చర్చీ, మరియ రాణి క్రెథెడికల్ చర్చీలతో పాటు పలు చర్చీల్లో ఆదివారం ఈస్టర్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాస్టర్స్ ఏస్తుక్రీస్తు పునరుత్థానం పొందిన అంశాన్ని ప్రస్తావిస్తూ ఆరాధనలు, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్యాయర్స్ పాడిన భక్తి గీతాలు మారుమ్రోగాయి. కార్యక్రమంలో సంఘ పెద్దలు కిస్టఫర్, విలియం, మోజెస్‌తో పాటు క్రెథిడల్ చర్చీలోని, మరియ రాణి పీఠాధిపతి దమన్ కుమార్, విచారణ గురువు తుమ్మ జోసఫ్, సంఘ పెద్దలు శౌరీ రాజు, కిరణ్, రజనీకాంత్, పసల శౌరయ్య తదితరులు పాల్గొన్నారు.

● కేతేపల్లి మండలంలోని ఇనుపాముల, రాయపురం, బీమారం, కేతేపల్లి చర్చీలు క్రీస్తు భక్తిగీతాలతో మార్మోగాయి. కేతేపల్లి జపమాల మాత చర్చిలో ప్రార్థనల సందర్భంగా చర్చి ఫాదర్ ఫ్రాంచీస్ మాట్లాడుతూ పాపాల నుంచి ప్రజలను విముక్తులను చేసేందుకే ఏసుప్రభువు శిక్ష అనుభవించి పునర్జన్మించాడని తెలిపారు. ఏసు బోధనలను అనుసరించి ప్రతి వారూ తమతోటి వారికి సహాయపడాలన్నారు.



కేతేపల్లి చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న ఫాదర్ ఫ్రాంచీస్

ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు ప్రారంభం

నల్లగొండ, రూరల్ ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఓపెన్ ఇంటర్‌కు 1,813 మంది విద్యార్థులకు 1,545మంది హాజరయ్యారు. అదేవిధంగా మధ్యాహ్నం జరిగిన అరబిక్ పరీక్షకు 42 మందికి 32 మంది హాజరయ్యారు. ఓపెన్ టెన్త్ పరీక్షకు 1,310 మందికి 1,137 మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు చందంపేటకు మంత్రి పొంగులేటి

నల్లగొండ, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): చందంపేట మండలంలో భూభారతి చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం హాజరుకానున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10.30గంటలకు ఆయన చందంపేటకు చేరుకొని 12గంటల వరకు నిర్వహించే అవగాహన సదస్సులో పాల్గొంటారని తెలిపారు. అనంతరం రంగారెడ్డి జిల్లాకు వెళ్తారని, ఈ అవగాహన సదస్సుకు రైతులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కలెక్టర్ కోరారు.

'భూభారతి'తో రైతులకు బహుళ ప్రయోజనాలు

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): భూభారతి చట్టంతో రైతులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఆదివారం నల్లగొండ మండలం దోమలపల్లి గ్రామంలో భూభారతిపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ధరణిలో ఎలాంటి సవరణలు చేసే అవకాశం ఉండేది కాదని, భూభారతిలో రికార్డులను అప్‌డేట్ చేసే అవకాశం ఉందన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన మీదటే భూముల రిజిస్ట్రేషన్ అవకాశం భూభారతిలో ఉందన్నారు. ధరణిలో అనుభవదారు కాలం లేదని, భూభారతిలో అనుభవదారులకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఆధార్ లాగే భూములకు భూధార్ కార్డు ఇస్తామన్నారు. రుణాలు కావాలంటే రైతులు ఎలాంటి పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని, ఆన్‌లైన్‌లో వివరాల ఆధారంగా రుణాలు మంజూరవుతాయన్నారు. ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణి స్థానంలో కొత్త చట్టం తెస్తామని హామీ ఇచ్చిన మేరకు భూభారతి చట్టం తెచ్చామన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో అశోక్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, వైస్ చైర్మన్ వెంకన్న, జడ్పీటీసీ మాజీ సభ్యుడు లక్ష్మయ్య, గుమ్ముల మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ మండలం దోమలపల్లిలో అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

భూ సమస్యలకు పరిష్కారాలు

● (తిప్పర్తి, ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారాలు లభించి సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. తిప్పర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ధరణి సమయంలో భూ సమస్యలు పరిష్కారంకాక బాధితులు కార్యాలయాల చుట్టూ తిరిగేవారని అన్నారు. దరఖాస్తుదారులు పౌతి కోసం ఆన్‌లైన్ చేసుకుంటే సంబంధిత తహసీల్దార్ నెల రోజుల వ్యవధిలో ఎలాంటి విచారణ చేయకుండా, ఉంటే ఆ తరువాత దరఖాస్తుదారుడు చేసిన దరఖాస్తు ప్రకారం వివరాలు ఆన్‌లైన్‌లో ఆటోమెటిక్‌గా అప్‌డేట్ అవుతుందన్నారు. భూభారతి చట్టం ద్వారా 90శాతం భూ సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. అసైన్డ్ భూమి ఉండి గతంలోని పాత పాస్‌పుస్తకంలో ఆ భూమి నమోదై ఉంటే విచారణ చేసి ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేస్తామన్నారు. సాదాబైనామాల 5ఎకరాల లోపు రైతులకు వర్తిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ మాట్లాడుతూ, భూభారతి చట్టం ద్వారా రైతులు వారి సమస్యలను పరిష్కరించుకునేందుకు వీలు ఉంటుందన్నారు. రైతులు కొత్త చట్టంపై అవగాహన పెంచుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో అశోక్‌రెడ్డి, తహసీల్దార్ పరశురామ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పాశం సంపత్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఛాయాదేవి, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు పల్లపు వెంకన్న, బత్తిని మట్టయ్య, వాడాల జానయ్య, బైరోజు బ్రహ్మచారి, దాసరి రవీందర్, కిన్నెర అంజి, తదితరులు పాల్గొన్నారు.

వరి కోతలకు యంత్రాల కొరత

- ఆకాశంలో మబ్బులు... ఆందోళనలో రైతులు
- కోత కోయించేందుకు ఆరాటం
- యంత్రాలు లేక ఇక్కట్లు



శాలిగౌరారంలో వరి కోస్తున్న యంత్రం

శాలిగౌరారం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం మండలంలో వరి కోతల సందడి నెలకొంది. గతంలో కూలీలతో వరి కోతలు కోసేవారు. కూలీల కొరత, అధిక కూలితో రైతులు యంత్రాల వైపు మొగ్గుచూపుతున్నారు. అంతేకాక వ్యవసాయం యాంత్రీకరణ నేపథ్యంలో ఐదేళ్లుగా వరి కోత యంత్రాలు ఊపందుకున్నాయి. దీంతో ప్రతీ సీజన్‌లో వరి కోతల సమయంలో యంత్రాల కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సాగు చేసిన భూములన్నీ ఒకేసారి కోతకు రావడం, వాతావరణ నేపథ్యంలో అన్నదాతలు తొందరగా కోతలు చేపట్టి ధాన్యం కాపాడుకోవాలని తాపత్రయపడుతున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట నేల పాలు కాకుండా కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు.

శాలిగౌరారం ప్రాజెక్టు ఆయకట్టులో వ్యవసాయ బావులు, బోర్ల కింద సేద్యం చేసిన వరి పంట ఒకేసారి కోతకు రావడంతో వరి కోత మిషన్లకు డిమాండ్ పెరిగింది. గతంలో బావుల బోర్ల కింద మొదలు, ప్రాజెక్టు, చెరువుల కింద తరువాత సేద్యం చేసే వారు. వరి పంట అంతా ఒకేసారి కోతకు వచ్చేది కాదు. కొన్నేళ్లుగా బావులు, బోర్లు, ప్రాజెక్టు, చెరువుల కింద ఒకేసారి సేద్యం చేస్తుండటంతో వరి కోతలన్నీ ఒకేసారి రావడం, గతానికి భిన్నంగా వరి పంటను ఎక్కువగా సేద్యం చేయడం వల్ల రైతులకు మిషన్లు దొరకక ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం యంత్రాల సంఖ్య పెరిగినా అందరు ఒకేసారి కోతలు ప్రారంభించడంతో యంత్రాల కోసం ప్రయత్నిస్తున్నారు. అడ్వాన్స్ డబ్బులు ఇచ్చేందుకు కూడా సిద్ధమవుతున్నారు. పలు ప్రాంతాల్లో అకాల వర్షాల కురుస్తున్నందున వాతావరణంలో మార్పులు సంభవిస్తున్నాయి. రైతులు ఆకాశం వైపు చూస్తూ దిగులు పడుతున్నారు. వర్షం కురిస్తే కోతలు చేపట్టేందుకు ఆరబెట్టిన పొలాలు మళ్లీ తడిసి ధాన్యం నేలపాలవుతుందని ఆందోళనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎంత తొందరగా వరి కోతలను పూర్తి చేస్తే అంత మంచిదన్న భావనలో యంత్రాల కోసం ఆరాటపడుతున్నారు. గతేడాది వరి కోతకు గంటకు హార్వెస్టర్లకు రెండు వేలు ఉండగా ఈ ఏడాది రూ.2500కు పెంచారు. చైన్ మిషన్‌కు రూ.3వేలు ఉండగా ప్రస్తుతం రూ.3500 పెంచారు. ఈ రేటును రైతులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా యంత్రాలు మాత్రం తొందరగా లభ్యం కావడం లేదని రైతులు పేర్కొంటున్నారు. ఒక పదిహేను రోజుల వరకు యంత్రాల కొరత ఉంటుందని, తర్వాత ఉండదని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

అకాల వర్షాలతో భయంగా ఉంది



వరి పంట అందరికీ ఒకేసారి చేతికి రావడంతో కొద్ది మేర వరి కోత యంత్రాల కొరత నెలకొంది. దీనికి తోడు అకాల వర్షాలు, రోజు మబ్బులు వస్తుండటంతో భయంగా ఉంది. వడగండ్ల వర్షానికి ధాన్యం రాలిపోయి నష్టం వాటిల్లుతుంది. చేతికి వచ్చిన వరి పంట కోయడానికి సిద్ధం కాగానే వర్షం పడితే పొలం ఆరడానికి మళ్లీ వారం రోజులు పడుతుంది. సమయానికి వరి కోయడానికి వరి కోత మిషన్ అందుబాటులో ఉండటం లేదు.

బీసు యాదగిరి, రైతు, శాలిగౌరారం

సన్‌డే మంటలు

- 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- బయటికి వెళ్లేందుకు జంకుతున్న ప్రజలు
- ఇబ్బందులు పడుతున్న వృద్ధులు, పిల్లలు

●7లో..



భక్తులతో కిక్కిరిసిన ఎల్లమ్మ క్షేత్రం



ఎల్లమ్మ తల్లికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

అమ్మవారికి నాగ సింహహారతి

కనగల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): కనగల్ మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిక్కిరిసింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు ఆలయ ప్రదక్షిణలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సతీమణి రమాదేవి కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాన్ని సందర్శించారు. అమ్మవారికి కుంకుమ అభిషేక పూజలు జరిపించి బోన నైవేద్యాలను భక్తిశ్రద్ధలతో అందజేశారు. అర్చకులు ఆమెకు తీర్థప్రసాదాలు ఇచ్చి వేద ఆశీర్వచనాలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. సాయంత్రం అర్చకులు అమ్మవారికి విశేష అలంకరణ చేసి నాగసింహ హారతి ఇచ్చారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయకమిటీ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఈవో జయరామయ్య పర్యవేక్షణలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

ఆసుపత్రుల్లో ఇక ఆబాస్ హాజరు

- విధుల్లో నిర్లక్ష్యానికి చెక్
- అమలుకానున్న నూతన విధానం

●6లో..

మొబైల్ ల్యాబ్‌లతో ఎంతో మేలు

ఆహార కల్తీలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం మొబైల్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తోంది. ప్రతీ జిల్లాకు ఒక మొబైల్ ల్యాబ్ ఉండేలా ప్రణాళిక సిద్ధం చేస్తోంది. భారత ఆహార పరిరక్షణ ప్రణాళిక సంస్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మొబైల్ ఫుడ్ లాబ్‌లను త్వరలో ఏర్పాటుచేయనుంది. దీంతో కల్తీ ఆహారాన్ని వెంటనే గుర్తించేందుకు వీలుపడనుంది. ఇది మంచి పరిణామమని, ఎంతో మేలు జరుగుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

(ఆంధ్రజ్యోతి-సూర్యాపేటటౌన్)

ఆహార కల్తీ జరుగకుండా ఉంటుంది



హోటళ్లలో, రెస్టారెంట్లలో ఇకమీదట ఆహార కల్తీకి ఆస్కారం తక్కువగా ఉంటుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసే మొబైల్ ల్యాబ్‌లతో వెంటనే కల్తీని గుర్తించే అవకాశం ఉంది. వివిధ పనుల నిమిత్తం సూర్యాపేట జిల్లా కేంద్రానికి వస్తాం. హోటళ్లలో ఆహారం కల్తీ అయినా బాగా లేకున్నా తినాల్సి వస్తోంది. ఇక నుంచి యజమానులు కూడా జాగ్రత్తగా ఉండే అవకాశం ఉంటుంది.

సూరారపు నరేష్, నూతనకల్.

కల్తీ జరిగినా చర్యలకు ఆలస్యం జరిగేది



పనుల నిమిత్తం సూర్యాపేటకు వచ్చినపుడు ఏదైనా రెస్టారెంట్లో ఆహారం తినే సమయంలో కల్తీ జరిగినట్టు గుర్తించినా అధికారులకు సమాచారం ఇచ్చినా చర్యలు అంతగా ఉండటం లేదు. ముఖ్యంగా తినే ఆహారం సరిగా లేకున్నా తప్పని పరిస్థితుల్లో తినాల్సి వస్తోంది. అధికారులకు సమాచారం ఇద్దామన్నా స్పందన అంతగా ఉండటంలేదు. ఈ మొబైల్ ల్యాబ్‌తో హోటల్ నిర్వాహకులు కూడా కొంత భయపడతారు. ఇలాంటి మొబైల్ ల్యాబ్‌లు జిల్లాకు ఎంతైనా అవసరం. అదనంగా మరి కొన్ని ఏర్పాటుచేసినా సంతోషమే.

ఇంద్రగంటి వెంకటేష్, ట్రాక్టర్ డ్రైవర్

కల్తీ జరిగినా తేలేందుకు జాప్యం



ఇటీవల కుటుంబంతో కలిసి బేకరీకి వెళ్లాం. అతిగా రంగులు వేసి ఉన్న బేకరీ ఫుడ్ బాగాలేదు. అధికారులకు సమాచారమిస్తే నెలల తరబడి కల్తీ అనే విషయం ధ్రువీకరించడానికి సమయం పడుతుందని తెలిసింది. మొబైల్ ల్యాబ్‌లతో కల్తీ విషయాన్ని గుర్తించడమే కాకుండా నిర్వాహకులపై చర్యలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఏదైనా వేడుకల్లో కుటుంబంతో కలిసి హోటల్‌లో, రెస్టారెంట్లలో తినాలంటేనే భయంగా ఉంది. ఏది కల్తీ, ఏది స్వచ్ఛమైందో తెలిసిపోతుంది.

రూప, గృహిణి, సూర్యాపేట

విరివిగా ల్యాబ్‌లు ఏర్పాటుచేయాలి



కల్తీలను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న మొబైల్ ల్యాబ్‌లు జిల్లాలో పాటు గ్రామాల్లో కూడా ఏర్పాటుచేయాలి. కేంద్రానికి దీటుగా గ్రామాల్లో కూడా హోటళ్లు, రెస్టారెంట్లు ఎక్కువయ్యాయి. ఇష్టానుసారంగా ఆహారంలో నిషేధిత రంగులను రుచి కోసం వాడుతున్నారు. దీంతో ప్రజల ఆరోగ్యానికి ప్రమాదం ఎక్కువగా ఉంది. అధికారులు కూడా విరివిగా హోటళ్లు తనిఖీ చేయాలి. హోటల్ నిర్వాహకులపై అవసరమైతే కేసులు నమోదు చేసి జరిమానాలు విధించాలి.

రామనరసమ్మ, సూర్యాపేట

బాల్యం బందీఖానా



● బాల్యవిహహాల నిరోధక చట్టం అమలు అంతంతమాత్రమే

బాల్య వివాహాల నిరోధక చట్టం నామమాత్రంగా తయారైంది. చట్టంపై అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. యుక్తవయసు రాకుండానే సంసార బంధనాలు నిరోధించాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేడం లేదు. గతేడాది యాదాద్రిభువనగిరి జిల్లాలో 15 బాల్యవివాహాలను అడ్డుకున్నారు. సమాజంలో గుట్టచప్పుడు కాకుండా జరిగే బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రతీ వివాహానికి రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేస్తూ చట్టాన్ని తీసుకువచ్చింది. అయినప్పటికీ రహస్యంగా బాల్యవివాహాలు కొనసాగుతున్నాయి.

(ఆంధ్రజ్యోతి-యాదగిరిగుట్టరూరల్)

బాల్యవివాహాలను అరికట్టేందుకు అవగాహన కల్పించాల్సి ఉంది. ఇందుకోసం ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలపై అధికారులు నిఘా ఉంచాలి. దగ్గరి బంధువని, ఇంట్లో పెద్దల చివరి కోరికంటూ, అనారోగ్యంతో ఉండే వారి కోసమంటూ గ్రామీణ ప్రాంతాల్లో బాల్యంలోనే పెళ్లిళ్లు చేసేస్తున్నారు. యాదాద్రిభువనగిరి జిల్లాలో గతేడాది 15 బాల్య వివాహాలను స్థానికుల సమాచారంతో అధికారులు అడ్డుకున్నారు. ఇవి బహిరంగంగా తెలిసినవే కావడంతో సాధ్యమైంది. కొంతమంది అధికారుల కంటపడకుండా దూరప్రాంతాల్లో ఎవరికీ తెలియకుండా పెళ్లిళ్లు చేస్తున్నట్లు సమాచారం. ఇలా బాల్యంలోనే చిన్నారులకు పెళ్లిళ్లు జరిగి అటు విద్యాభ్యాసం నిలిచిపోవడంతో భవిష్యత్‌లో అనారోగ్య సమస్యలు ఎదురుకానున్నాయి.

అడ్డుకున్న రెండు నెలలకు...

యాదగిరిగుట్ట మండలంలో కొన్నేళ్ల కిందట ఓ గ్రామంలో బాల్యవివాహం జరుగుతున్న సమాచారాన్ని స్థానికుల ద్వారా అధికారులకు అందించింది. అక్కడి వెళ్లిన సీడీపీవో, ఇతరులు ఆ వివాహాన్ని అడ్డుకున్నారు. వారికి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు. అయితే ఆ తర్వాత వారి గురించి అధికారులు మరిచిపోయారు. దీంతో ఎవరికీ తెలియకుండా రెండు నెలల తర్వాత ఓ దేవాలయంలో బాలికకు పెళ్లి చేశారు. ప్రస్తుతం ఆ బాలికకు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం.

బాల్యవివాహాలను నిరోధించడంలో విఫలం



ప్రభుత్వం బాల్య వివాహాలను అరికట్టడానికి తీసుకువచ్చిన చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి అవగహన కల్పించడంలో అధికారులు విఫలం చెందారు. ప్రభుత్వ ఆశయం నీరుగారుతోంది. ఇప్పటికైనా ప్రత్యేకచొరవ తీసుకొని పూర్తిస్థాయిలో చట్టంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత వారిపై ఉంది.

పేరబోయిన మహేందర్, కొత్తగుండ్లపల్లి

● చట్టం అమలు చేస్తేనే...

బాల్య వివాహాలను అడ్డుకునేందుకు వివాహాల రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్న చట్టాన్ని తీసుకువచ్చింది. అయితే ఈ చట్టం అమలుపై అటు అధికారులకు, ఇటు ప్రజలకు ఆసక్తి లేకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో బాల్య వివాహాలకు కారణమవుతున్నాయి. వివాహ రిజిస్ట్రేషన్‌ను ఖచ్చితంగా అమలు చేయడం ద్వారానే బాల్య వివాహాలకు అడ్డుపడే అవకాశం ఉంది.

సెక్టార్ పరిధిలో అవగాహన కల్పిస్తున్నాం



బాల్యవివాహాలను అరికట్టేందుకు నెలకు ఒకసారిగా అంగన్‌వాడీ సమావేశాల్లో వివరిస్తున్నాం. తప్పనిసరిగా వివాహాలను రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని చెబుతున్నాం.రిజిస్ట్రేషన్లతో కలిగే ప్రయోజనాలను మహిళలకు వివరించి వారిలో చైతన్య కలిగిస్తున్నాం. బాల్యవివాహాల సమాచారం వస్తే వెంటనే చైల్డ్‌లైన్ బాలపరిరక్షణ విభాగానికి అప్పగిస్తున్నాం. 2024లో బాహుపేటలో బాల్యవివాహాన్ని అడ్డుకున్నాం.

స్వరాజ్యం, సీడీపీవో

గతేడాది 15 బాల్యవివాహాలను అడ్డుకున్నాం



యాదాద్రి జిల్లావ్యాప్తంగా 2024లో 15 బాల్యవివాహాలను అరికట్టాం. వారి తల్లిదండ్రులకు బాల్యవివాహాలు నేరమని, చేయవద్దని వివరించి నిలిపివేశాం. పిల్లల చదువు కొనసాగించేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రధానంగా పేదరికం, తల్లిదండ్రులు కోల్పోయిన, కేవలం తల్లి ఉండటంతో వివాహాలు చేయనిస్థితిలో ఉన్న పిల్లలు ఎక్కువశాతం బాల్యవివాహాలు చేసుకుంటున్నారు.

బండారి జయశ్రీ, చైర్‌పర్సన్, బాల సంక్షేమ సమితి

పంచాయతీల్లో రిజిస్ట్రేషన్ ఉచితం

బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం వివాహం చేసుకున్న ప్రతి జంటకూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలనే నిబంధన పెట్టింది. వివాహాల్లో ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలు ఇబ్బందులు పడకుండా, అందుబాటులో ఉండేలా గ్రామ పంచాయతీలో, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో వివాహ నమోదు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించింది. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి కేవలం రూ. 210 చెల్లిస్తే సరిపోతుంది. గ్రామపంచాయతీలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మాత్రం ఉచితంగా చేసుకొనే అవకాశం ప్రభుత్వం కల్పించినా దీనిపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించకపోవడంతో సమస్య ఎదురవుతోంది. ఇదిలాఉండగా ఇళ్ల వద్దకాకుండా ఎక్కువ శాతం ఫంక్షన్‌హాల్‌లో వివాహాలు నిర్వహిస్తున్నారు. దీంతో పంచాయతీలకు సమాచారం చేరే అవకాశం లేకుండా పోతోంది. కులాంతర వివాహం చేసుకునేవారికి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌తో ఎంతో భద్రత ఉంటుంది. ప్రభుత్వం ద్వారా పారితోషికంతో పాటుగా ప్రభుత్వ ఉద్యోగాలలో కొంతవరకు మేలు జరిగే అవకాశం ఉంటుంది. గ్రామాల్లో జరిగే వివాహాలకు రిజిస్ట్రేషన్లపై అవగాహన కల్పిస్తున్నామని యాదగిరిగుట్ట ఎంపీడీవో నవీన్ కుమార్ తెలిపారు.

యాదాద్రిభువనగిరి జిల్లాలో

యాదాద్రిభువనగిరి జిల్లావ్యాప్తంగా 218 గ్రామపంచాయతీలు, ఆరు మునిసిపాలిటీలు ఉన్నాయి. యాదగిరిగుట్ట, మోత్కుర్, రామన్నపేట, భువనగిరి, బీబీనగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 2024లో సుమారు 4వేల జంటలు వివాహాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోగా, 2025 ఏప్రిల్ 19 నాటికి 1,500 జంటలు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు సమాచారం. కాగా వేల సంఖ్యలో వివాహాలు జరుగుతున్నప్పటికీ కేవలం వందల సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరగడం గమనార్హం. ప్రస్తుతం వివాహాల సీజన్ ఉన్నందున అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వివాహ రిజిస్ట్రేషన్లపై అవగాహన కల్పించాలని విద్యావంతులు, సీనియర్ సిటిజన్లు కోరుతున్నారు.

ఆసుపత్రుల్లో ఇక ఆబాస్ హాజరు

● వైద్యవిధుల్లో నిర్లక్ష్యానికి చెక్

● అమలుకానున్న నూతన హాజరు విధానం

భువనగిరి (కలెక్టరేట్), ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : సర్కారు దవాఖానాల్లో నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లకు అవసరమైన చికిత్స, సేవల్లో పారదర్శకత కోసం డాక్టర్లు, సిబ్బందికి ఆధార్ బేస్డ్ అటెండెన్స్ సిస్టం(ఆబాస్)ను అమలుచేయాలని నిర్ణయించింది. రోగులకు ఎక్కడైతే వైద్యం చేస్తున్నారో అక్కడి నుంచే వైద్యులు, సిబ్బంది హాజరు వేసుకునే ఆబాస్ విధానాన్ని ఆధార్ నంబరుతో హాజరును వేసేలా ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ సంస్థ తీసుకొచ్చిన నూతన సాంకేతికతతో మొబైల్ ఫేస్ డిటెక్షన్‌తో అటెండెన్స్ నమోదు కానుంది. ప్రస్తుతం బయోమెట్రిక్ హాజరు ఉన్నచోట కూడా నూతన హాజరు విధానం ఆబాస్‌తోనే వేసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. విధులు నిర్వహిస్తున్నామని చెబుతూ వైద్యసేవలు అందించని వారికి ఆబాస్ విధానంతో చెక్‌పడనుంది.

మే నుంచి అమలుకు యోచన

ఆసుపత్రులకు వచ్చే రోగులకు అవసరమైన వైద్యులు, సిబ్బంది నిర్ణీత సమయంలో వైద్యం అందించడానికి ఆబాస్ హాజరు ప్రామాణికంగా మారనుంది. దీంతో ప్రభుత్వం ఆశించిన మేరకు రోగులకు వైద్యసేవలు అందనున్నాయి. ఆబాస్ అటెండెన్స్ కోసం ఇప్పటికే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది సమగ్ర వివరాలను ఉన్నతాధికారులకు పంపినట్లు తెలుస్తోంది.

జిల్లా అధికారి నుంచి ఆఫీసు సబార్డినేట్ వరకు



జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ పరిధిలోని డీఎంహెచ్‌వో నుంచి కింది స్థాయి అటెండరు వరకు ఆబాస్ ద్వారా హాజరునమోదు చేసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అక్కడక్కడా కొందరు వైద్యులు, సిబ్బంది ఆసుపత్రులకు ఇలా వచ్చి అలా వెళ్తున్నారనే ఆరోపణలుండటం, కొందరు విధులకు హాజరుకాకుండా క్షేత్రస్థాయిలో ఉండి ఇక్కడే విధులు నిర్వహిస్తున్నామని చెబుతూ విధులకు హాజరుకావడం లేదనే ఫిర్యాదులు అందాయి. బయోమెట్రిక్ హాజరు వేసుకోవాల్సి ఉన్నా అవేమీ పట్టించుకోకుండా అవకతవకలు చేస్తున్నారని ఆరోపణలతో ఆబాస్ అటెండెన్స్‌ను తీసుకొచ్చినట్లు సమాచారం. ఆబాస్ నూతన హాజరు విధానంలో ఉదయం విధులకు హాజరు కాగానే, సాయంత్రం విధులు ముగించుకున్న తర్వాత తప్పనిసరిగా నమోదు కావాల్సి ఉండటంతో కొన్ని వైద్య సంఘాలు ఈ విధానానికి పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఆబాస్‌తో పారదర్శకంగా హాజరు



వైద్యసేవల్లో పారదర్శకత కోసం ప్రభుత్వం నూతన హాజరు విధానాన్ని అమలు చేయాలని ఆదేశించింది. జిల్లాలో పనిచేస్తున్న వారి వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు అందజేశాం. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం విధులు నిర్వహించడానికి ఆబాస్ అటెండెన్స్ తోడ్పడనుంది. 100 శాతం హాజరునమోదుతో వైద్య విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బంది వివరాలు తెలుస్తాయి. పూర్తిస్థాయిలో మెరుగైన వైద్యసేవల కోసం విధిగా అందరూ సమయపాలన పాటించాలి.

డాక్టర్ ఎం.మనోహర్, డీఎంహెచ్‌వో యాదాద్రిభువనగిరి జిల్లా

సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం	590.00 అడుగులు
టీఎంసీలు	312.0450
ప్రస్తుత నీటి మట్టం	515
టీఎంసీలు	140.3150
ఎడమకాల్వకు నీటి విడుదల	నిల్
కుడికాల్వకు	నిల్
విద్యుత్ కేంద్రం ద్వారా	నిల్
క్రస్ట్ గేట్ల ద్వారా	నిల్
ఎస్ఎల్‌బీసీ ద్వారా	1,350 క్యూసెక్కులు
వరద కాల్వ ద్వారా	నిల్
ఇన్‌ఫ్లో	నిల్
అవుట్‌ఫ్లో	1,350 క్యూసెక్కులు

పులిచింతల ప్రాజెక్టు

పూర్తిస్థాయి నీటి నిల్వ	45.77 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ	32.83 టీఎంసీలు
పులిచింతలకు నీటి రాక	నిల్
అవుట్‌ఫ్లో	4000 క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	నిల్

మూసీ నీటిమట్టం

పూర్తిస్థాయి నీటి మట్టం	645 అడుగులు
టీఎంసీలు	4.46
ప్రస్తుత నీటి మట్టం	628.10 అడుగులు
టీఎంసీలు	1.15
కాల్వలకు విడుదల	నిల్
ఇన్‌ఫ్లో	454.74 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	61.56 క్యూసెక్కులు

లక్ష్మీనృసింహుడికి శాస్త్రోక్తంగా నిత్యపూజలు

● స్వామివారిని దర్శించుకున్న 45వేల మంది భక్తులు

● దర్శనానికి సుమారు మూడు గంటల సమయం





యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ దర్శన క్యూలైన్లలో వేచిఉన్న భక్తులు, నిత్యతిరుకల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట రూరల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఆదివారం లక్ష్మీనృసింహుడికి నిత్యపూజలు ఘనంగా కొనసాగాయి. వేకువజామున సుప్రభాతంతో నిత్యారాధనలు ఆరంభించిన ఆచార్యులు రాత్రి వేళ మహానివేదన, శయనోత్సవ పర్వాలతో ఆలయ ద్వారబంధనం చేశారు. గర్భాలయంలోని స్వయంభువులకు అభిషేకం, అర్చనలు, ప్రాకార మండపంలో హోమం, నిత్యతిరుకల్యాణోత్సవ పర్వాలు సంప్రదాయరీతిలో కొనసాగాయి. కొండపైన శివాలయంలో రామలింగేశ్వరుడికి నిత్య పూజలు, నిత్య రుద్రహవనం, కొండకింద వ్రత మండపంలో సత్యనారాయణస్వామి వ్రతపూజలు శైవాగమ పద్ధతిలో కొనసాగాయి.

గుట్టపై భక్తుల సందడి

గుట్టపై భక్తుల సందడి నెలకొంది. వారాంతపు సెలవు దినం కావడంతో ఇష్టదైవాలను దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. కొండకింద లక్ష్మీపుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం ఇష్టదైవాల దర్శనాల కోసం కొండపైకి చేరుకున్నారు. భక్తులతో కొండపైన ఆలయ తిరువీధులు, స్వామివారి ఉభయ దర్శనాల క్యూలైన్లు నిండిపోయాయి. ధర్మదర్శనానికి మూడు గంటలు, ప్రత్యేక దర్శనానికి సుమారు రెండు గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. సుమారు 45వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు దేవస్థాన అధికారులు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన రమ్యశ్రీ భక్తురాలు దర్శనం ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఆర్టీసీ బస్సు ఎక్కుతుండగా బస్సు ఫుట్‌బోర్డు తగిలి స్వల్పంగా గాయపడింది. ఆమెకు కొండపైన ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించారు. ఎలాంటి ఇబ్బంది లేదని అధికారులు తెలిపారు.

మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహుడి కల్యాణం

మఠంపల్లి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి లక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో నిత్యకల్యాణంతో పాటు శివకేశవులకు ఆదివారం ఆరాధనలు జరిగాయి. స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. పుష్పాలంకరణ పూర్తయ్యాక ఆరెపత్రితో అష్టోత్తరనామార్చనలు, పరివార దేవతలకు ప్రాబోధి నివేదనలు చేశారు. గోదాదేవి సన్నిధిలో నిత్యకల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.

హైదరాబాద్ నుంచి సాగర్‌కు ప్రైవేట్ సర్వీస్ టూర్ విజయవంతం



హైదరాబాద్‌లో జెండా ఊపి ట్రావెల్స్ బస్సును ప్రారంభిస్తున్న బుద్ధవనం ఓఎస్‌డీ సుదన్‌రెడ్డి, జీఎం అంజిరెడ్డి, సంఘపాల బంతే

నాగార్జునసాగర్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్ నుంచి పర్యాటక ప్రాంతమైన నాగార్జునసాగర్‌కు ఏర్పాటుచేసిన టూరిజం అనుమతి పొందిన ప్రతిమ ట్రావెల్స్ బస్ సర్వీసు మొదటి ట్రిప్పు విజయవంతమైంది. హైదరాబాద్‌లో ఆదివారం మొదటి బస్సు సర్వీసును బుద్ధవనం ఓఎస్‌డీ సుదన్‌రెడ్డి, టూరిజం మార్కెటింగ్ జీఎం అంజిరెడ్డి, సంఘపాల బంతేలు జెండా ఊపి ప్రారంభించారు. మొదటి ట్రిప్పులో మొత్తం 37 మంది పర్యాటకులు సాగర్‌కు వచ్చినట్లు ప్రతిమ ట్రావెల్స్ నిర్వాహకులు కిశోర్ కుమార్ తెలిపారు. బుద్ధవనం సమావేశ మందిరంలో పర్యాటకులకు వన విశేషాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఈవో శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు బుద్ధవనంలోని పర్యాటక ప్రాంతాలైన స్థూపవనం, ధ్యాన వనం, జాతక వనం, మహాస్థూపాలను విశిష్టతను వివరించారు. అనంతరం పర్యాటక శాఖ లాంచీలో జలాశయం మధ్యలో ఉన్న నాగార్జునకొండకు చేరుకుని అక్కడ బౌద్ధ మత స్థూపాలను, నమూనాలను, మ్యూజియాన్ని తిలకించారు. కార్యక్రమంలో వారి వెంట బుద్ధవనం మేనేజర్ శ్యాంసుందర్‌రావు ఉన్నారు.

రఘునాథుడి మార్గం అందరికీ అనుసరణీయం

●త్రిదండి చినజీయర్ స్వామి

హనుమకొండ కల్చరల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : శ్రీవైష్ణవ సంప్రదాయంలో దేశంలో ఉన్న విశిష్ట అద్వైత తత్సంప్రదాయ పండితుల్లో అతి విలక్షణ వ్యక్తిత్వం గలవారిలో ఓరుగల్లుకు చెందిన నల్లాన్ చక్రవర్తుల రఘునాథాచార్య స్వామిది అగ్రతాంబూలమని, ఆయన మార్గం అనుసరణీయమేనని త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్‌స్వామి ఉద్బోధించారు. ఆదివారం వరంగల్ నగర సమీపంలోని శ్రీరంగనాథస్వామి ఆలయంలో నిర్వహించిన రఘునాథాచార్య శత తిరునక్షత్ర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. సత్సంప్రదాయ పరిరక్షణ కార్యదర్శి సముద్రాల శఠగోపాలాచార్య అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. అనంతరం పండితులను సత్కరించారు. ప్రత్యేక ప్రశంసాపత్రం, రూ.10వేల నగదును అందుకున్న వారిలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు యాదగిరిగుట్ట ప్రధాన అర్చకుడు పాంచరత్న ఆగమ పండితుడు తాళ్లూరి వెంకటాచార్యులు, పాంచరాత్ర ఆగమ ప్రతిష్ఠాచార్యుడు, మైహోం దేవాలయ ప్రధాన అర్చకుడు ముడుంబై క్రిష్ణమాచార్యులు ఉన్నారు.



యాదగిరి గుట్ట ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులుకు రఘునాథ దేశిక పురస్కారాన్ని అందజేస్తున్న జీయర్ స్వామి

విజయవాడ-హైదరాబాద్ హైవేపై వారాంతపు వాహనాల రద్దీ

కేతేపల్లి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి):నల్లగొండ జిల్లా కేతేపల్లి మండల పరిధిలోని విజయవాడ-హైదరాబాద్ జాతీయరహదారి(65)పై ఆదివారం వారాంతపు రద్దీ కొనసాగింది. శుక్రవారం గుడ్‌ఫ్రైడే, శని, ఆది వారాలు వారాంతపు సెలవులు రావడంతో హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లిన ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు సోమవారం తమ విధులకు హాజరయ్యేందుకు ఆదివారం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. దీంతో 65వ నెంబరు హైవేపై హైదరాబాద్ వైపు మార్గంలో వాహనాలతో రద్దీ నెలకొంది. విజయవాడ మార్గంలో అంతంతమాత్రంగా వాహనాలు కనిపించాయి. వాహనాల రద్దీ ఆదివారం మధ్యాహ్నం నుంచే ప్రారంభం కాగా సాయంత్రానికి మరింత పెరిగింది. దీంతో కేతేపల్లి మండలం కొర్లపహాడ్ శివారులోని టోల్‌ప్లాజా వద్ద వాహనాలు నెమ్మదిగా కదిలాయి. వాహనాల రద్దీకి అనుగుణంగా టోల్‌ప్లాజాలోని 12 కౌంటర్లలో ఆరు కౌంటర్లు హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలకు కేటాయించారు. హైదరాబాద్ మార్గంలో వాహనాలు బారులు కట్టి నెమ్మదిగా వెళ్లాయి.



కొర్లపహాడ్ టోల్‌ప్లాజా హైదరాబాద్ వెళ్లే మార్గంలో వాహనాల బారులు

సన్‌డే మంటలు

● 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు ● బయటికి వెళ్లడానికి జంకుతున్న ప్రజలు



నల్లగొండ, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఏప్రిల్ నెలలో వేసవి తీవ్రతకు ప్రజలు తల్లడిల్లిపోతున్నారు. ఆదివారం 40.0డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదు కాగా, కనిష్ట ఉష్ణోగ్రతలు 24.4డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. రాజధాని హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు జిల్లాలో అకాల వర్షాలు కురిసి వాతావరణం కొంత చల్లబడినప్పటికీనీ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎండ తీవ్రత పెరుగుతోంది. ఓ వైపు మబ్బుల ఎండ ఉంటూనే మరో వైపు మధ్యాహ్నం తర్వాత పగటి ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యాయి. ఈ ఏడాది ఏప్రిల్ మాసంలో 40డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడం ఇదే మొదటిసారి. పగటి ఉష్ణోగ్రతలు పెరుగు తుండడంతో జనం రోడ్డుపైకి రావడానికి జంకుతు న్నారు. చిన్న పిల్లలు, నడి వయస్సు వారు వృద్ధులు ఆరోగ్యప రంగా ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. కనీస ఫ్యాన్ గాలి అయిన ఉండలేని పరిస్థితి ఉంది. ఎండల తీవ్రతతో కూలర్లు, ఏసీల వాడకం పెరిగింది. ప్రత్యామ్నాయంగా ప్రజలు కూల్ డ్రింక్‌లు, లస్సీలు, మజ్జిగ, చెరుకు రసాలు, కొబ్బరి నీళ్లు, ఐస్‌క్రీమ్‌లు పెద్దఎత్తున ఉపయోగిస్తున్నారు. అయినప్పటికీనీ ఎండ నుంచి ఉపశమనం లేదని వాపోతున్నారు. మరో నెలన్నర వరకు ఇదే విధంగా ఎండలు ఉండే పరిస్థితి ఉంది. వచ్చే మే నెలలో ఎండ తీవ్రతల మరింత తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది.

వారంరోజుల ఉష్ణోగ్రతలు

తేదీ	కనిష్ట	గరిష్ట
14	24.4	38.0
15	24.0	37.5
16	23.0	38.0
17	23.4	39.0
18	24.2	38.0
19	24.6	38.5
20	24.4	40.0

బైక్‌ల జోరు.. ప్రజలు బేజారు

● సూర్యాపేట పట్టణ ప్రధాన రోడ్లపై అధిక స్పీడ్‌తో యువకుల సవారీ ● సైలెన్సర్లు తీసేసి పెద్ద శబ్దాలతో వెళ్తున్న వైనం ● విదేశీ కంపెనీల బైక్‌లతో హంగామా

సూర్యాపేటక్రైం, ఏప్రిల్ 20, (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారులపై స్పీడ్‌గా వెళ్లాల్సిన బైక్‌లు పట్టణంలో కూడా రయ్ రయ్ మంటూ చక్కర్లు కొడుతున్నాయి. సూర్యాపేట జిల్లాకేంద్రంలోని ప్రధాన రోడ్లపై యువకులు అధిక స్పీడ్‌తో వెళ్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. కొందరు యువకులు బెల్లెట్ వాహనాల సైలెన్సర్లు తీసివేసిపెద్దగా శబ్దం చేస్తూ వేగంతో వెళ్తూ పాదచారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. విదేశాల నుంచి వచ్చే బైక్‌లు కూడా సూర్యాపేటలో ఉన్నాయి. బ్రిటన్, జర్మనీ నుంచి వచ్చిన ఒక్కో బైక్ ఖరీదు రూ.12లక్షల నుంచి రూ.15లక్షల దాకా ఉంటుంది. మొదటి గేర్‌లోనే ఇది కనీసం 120 కిలో మీటర్ల వేగంలో వెళ్తాయి. ఇలాంటి బైక్‌లతో పాటు ఇటీవల మార్కెట్‌లోకి వచ్చిన వివిధ రకాల కంపెనీల బుల్లెట్ వాహనాలు, ఎఫ్‌జడ్‌తో పాటు ఇతర బైక్‌లను వాడుతున్నారు. బైక్‌లకు కంపెనీ నుంచి



వచ్చిన సైలెన్సర్లను తీసివేసి శబ్ధం పెద్దగా వచ్చే వాటిని బిగిస్తున్నారు. అవి పెద్దగా శబ్దం కూడా చేస్తాయి. పట్టణంలోని 60అడుగుల రోడ్డు, వెంకటేశ్వర థియేటర్ రోడ్డు, మెయిన్‌రోడ్డు, చర్చికాంపౌండ్ రోడ్డు, కొత్త బస్టాండ్ ప్రాంతం, ఎంజీరోడ్డు, నిర్మల ఆస్పత్రి రోడ్డులో ఎక్కువగా యువకులు బైక్‌లపై అతివేగంగా వెళ్తూ మహిళలు, విద్యార్థినీలను ఇబ్బందులు కలిగిస్తున్నారు. బైక్‌ల మధ్య స్టాండ్‌ను రోడ్డుకు తగిలిస్తూ నిప్పురవ్వలు లేపుతూ బైక్‌లపై వెళ్తున్నారు. అసలే వాహనదారులు నెమ్మదిగా వెళ్తుండగా పరిధి దాటిన వేగంతో వెళ్తూ బైక్‌లను వంకర టింకరగా తిప్పుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. పోలీసులు మాత్రం ఎప్పుడో ఒకసారి పట్టుకుని కౌన్సిలింగ్ ఇస్తున్నారే తప్ప వాటిని నియంత్రించలేకపోతున్నారు. పట్టణంలో ఎంతోమంది వృద్ధులు, చిన్న పిల్లలు సైతం తెలియక రోడ్డుపైకి వస్తారు. అధిక స్పీడ్‌తో వెళ్తున్న బైక్‌లు తగిలి ప్రమాదాలకు గురవుతున్నారు.

సాయంత్రమైతే బైక్‌ల గోల

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60అడుగుల రోడ్డులో ఎక్కువగా కళాశాలలు, పాఠశాలలు ఉన్నాయి. సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల మధ్య విద్యార్థులు బయటికి వస్తారు. ఆ సమయంలో పోకిరి యువకులు ఒక్కో బైక్‌పై ముగ్గురు ఎక్కి అధిక వేగంతో తమ హీరోయిజాన్ని చూపిస్తున్నారు. పొరపాటున ఎవరికైనా తగిలిందంటే ప్రాణాలు కూడా కోల్పోయే ప్రమాదముంది. గతంలో పోలీసులు వీరిపై నిఘా పెట్టి కొంత కట్టడి చేసినా ఇటీవల కాలంలో మళ్లీ ఎక్కువైంది. అధిక వేగం, బైక్‌పై ముగ్గురు వెళ్లడం నేరం. లైసెన్సులు లేకుండా డ్రైవింగ్ చేసే వారు కూడా ఎంతో మంది ఉన్నారు. వీరిపై అపరాధ రుసుం విధించడంతో పాటు తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ చేయకుంటే డ్రైవింగ్ చేసే వారు కూడా ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయే అవకాశముంది.

నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు



సూర్యాపేట పట్టణంలో నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. బైక్‌లకు సైలెన్స్‌లు తీసివేసి పెద్ద పెద్ద శబ్దాలతో బైక్‌లు నడిపితే సీజ్ చేస్తాం. బైక్‌లపై ఇద్దరు కంటే ఎక్కువ మంది ఉన్నా జరిమానాలు విధిస్తాం. బైక్ నడిపే వారు లైసెన్సు, బైక్ ఇన్సూరెన్స్‌తో పాటు హెల్మెట్ కూడా ధరించాలి.

పీ. వీరరాఘవులు, సూర్యాపేట పట్టణ ఇన్‌స్పెక్టర్.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మోత్కూరు, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు మండలం పాటిమట్ల-అనాజిపురం గ్రామాల మధ్య వలిగొండ-తొర్రూరు రోడ్డుపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. ఎస్‌ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం నిదానపురం గ్రామానికి చెందిన కాగు గణేష్(21) అదే గ్రామానికి చెందిన పులుగుజ్జ సంపత్‌తో కలిసి నిదానపురం నుంచి హైద్రాబాద్‌కు బైక్‌పై వెళుతున్నాడు. ఈ క్రమంలో పాటిమట్ల-అనాజిపురం గ్రామాల మధ్య ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ ఢీకొనడంలో గణేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఆస్పత్రికి తరలించారు. గణేష్ తల్లి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

మోత్కూరు, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పొడిచేడు గ్రామంలో ఆదివారం ఉదయం రోడ్డు పక్కన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. గ్రామస్థుల సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి విచారణ నిర్వహించారు. మృతదేహాన్ని రామన్నపేట మార్చురీకి తరలించారు. ఆ వ్యక్తి శనివారం రాత్రి నార్కట్‌పల్లి నుంచి మోత్కూరు వెళ్లే బస్సులో వచ్చి పొడిచేడు వద్ద బస్సు దిగాడు. రాత్రి బస్‌షెల్టరు వద్ద పడుకున్నాడని చెబుతున్నారు. ఆదివారం ఉదయం అటుగా వెళుతున్నవారు చూసే సరికి బస్ షెల్టరుకు సమీపంలో ఉన్న కల్వర్టు వద్ద రోడ్డు పక్కన విగతజీవిగా పడి ఉన్నాడు. కల్వర్టు దిమ్మెపై పడుకుని, దానిపై నుంచి కింద పడి ఉంటాడని భావిస్తున్నారు. మృతుడు రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావు మండలం మామడిపల్లి గ్రామానికి చెందిన తీపిరెడ్డి సుదర్శన్‌రెడ్డిగా గుర్తించారు. అతను వ్యాపారం చేసేవాడని, వ్యాపారంలో నష్టం రావడంతో భార్యాపిల్లలు పట్టించుకోవడం లేదని, దాంతో అతను ఎక్కడెక్కడో తిరుగుతుంటాడని చెప్పుకుంటున్నారు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు చెబుతున్నారు. ఆదివారం రాత్రి వరకు తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్‌ఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో ఇద్దరు మృతి



లక్ష్మీనారాయణ(ఫైల్)

మిర్యాలగూడ అర్బన్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లాలో విద్యుదాఘాతంతో ఆదివారం ఇద్దరు మృతిచెందారు. నల్లగొండజిల్లా మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామానికి చెందిన బొడ్డుపల్లి లక్ష్మీనారాయణ(48) తనకున్న కొద్దిపాటి వ్యవసాయ భూమిని సాగు చేస్తూనే గ్రామంలో ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం గ్రామస్థులతో కలిసి గ్రామ శివారులోని చెరువు వద్ద చేపలు పట్టేందుకు వెళ్లాడు. తన వెంట తెచ్చుకున్న మంచినీళ్లు అయిపోవడంతో ఇంటికి వెళ్లాడు. దాహం తీర్చుకొని తిరిగి చెరువు వద్ద తన వాటాకు వచ్చే చేపలు తెచ్చుకునేందుకు వెళ్తుండగా, మార్గం మధ్యలో జానపాటి సైదులుకు చెందిన వ్యవసాయ భూమిలో విద్యుత్ మోటారు స్టార్టర్‌కు చెందిన విద్యుత్‌తీగ ప్రమాదవశాత్తు కాలుకు తగిలింది. విద్యుదాఘాతంతో లక్ష్మీనారాయణ అక్కడికక్కడే మృతిచెందాడు. గమనించిన స్నేహితులు పోలీసులు, గ్రామస్థులకు సమాచారమిచ్చారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలం వద్దకు చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మృతదేహాన్ని ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. మృతుడి కుమారుడు బొడ్డుపల్లి మధు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్‌ఐ లక్ష్మయ్య తెలిపారు. కాగా లక్ష్మీనారాయణకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

సెల్‌ఫోన్ ఛార్జింగ్ పెడుతుండగా...



హేమసాగర్ పాటిల్ మృతదేహం

మాడ్గులపల్లి: విద్యుదాఘాతంతో యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని గండ్రవానిగూడెం గ్రామంలో శనివారం రాత్రి జరిగింది. ఎస్‌ఐ కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం.. చత్తీస్‌ఘడ్ రాష్ట్రం గరియాబండ్ జిల్లా మంగర్ గ్రామానికి చెందిన హేమసాగర్ పాటిల్(21) మండలంలోని గండ్రవానిగూడెం గ్రామం శివారులో అనిల్‌రెడ్డికి చెందిన ఇటుకబట్టీలో పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి హేమసాగర్ పాటిల్ ఇటుక బట్టీల వద్ద గల తన రూమ్‌లో తడి చేతులతో డబుల్ పిన్ హోల్డర్‌కు మొబైల్ ఫోన్‌కు చార్జింగ్ పెడుతుండగా విద్యుదాఘాతానికి గురై కిందపడిపోయాడు. కుటుంబసభ్యులు, ఇటుకబట్టీ యజమాని గమనించి వెంటనే హేమసాగర్ పాటిల్‌ను చికిత్స నిమిత్తం మిర్యాలగూడలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందాడని నిర్ధారించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు తెలిపారు. పాటిల్ సోదరి సునీతపాటిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

22 క్వింటాళ్ల పటిక, బెల్లం స్వాధీనం



ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్న పటిక, బెల్లం

మిర్యాలగూడ అర్బన్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): గోడౌన్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన పటిక, నల్ల బెల్లాన్ని నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఎక్సైజ్ అధికారులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ ఎస్‌ఐ రాఘవేందర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... స్థానిక గాంధీనగర్‌కు చెందిన బైసాని సత్యనారాయణ అనే వ్యాపారి తన స్కూటీపై గోనె సంచుల్లో బెల్లం తరలిస్తున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారంతో అదుపులోకి తీసుకొని విచారించారు. అనంతరం సదరు వ్యాపారికి సంబంధించిన గోడౌన్‌లో తనిఖీలు నిర్వహించారు. సుమారు 14క్వింటాళ్ల పటిక, ఎనిమిది క్వింటాళ్ల బెల్లం నిల్వలను గుర్తించారు. నిషేధిత పటిక, బెల్లాన్ని నిల్వచేసి ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తూ అక్రమ వ్యాపారం సాగిస్తున్న సత్యనారాయణపై కేసు నమోదు చేసి పట్టిక, బెల్లం రవాణాకు ఉపయోగిస్తున్న స్కూటీని సీజ్ చేశారు. సత్యనారాయణను రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ ఎస్‌ఐ తెలిపారు. తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్‌ఐ షేక్ పర్వీన్, సిబ్బంది లతీఫ్, అనిల్‌కుమార్, కరుణాకర్, నరేష్, శ్రీనివాసరెడ్డి, ప్రభువరం, సుభాష్, వాణి, రమణ పాల్గొన్నారు.

ఐదు ఎకరాల జామాయిల్ తోట దగ్ధం

అర్వపల్లి, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలంలోని బొల్లంపల్లి గ్రామంలో ఆదివారం జామాయిల్ తోట దగ్ధమైంది. గ్రామానికి చెందిన రైతు గుర్రం శ్రీదేవి మూడు ఎకరాల జమాలి చెట్లకు ఆదివారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోయాయి. సుమారు రూ.5లక్షల విలువ చేసే జమాలి చెట్లు కాలిపోయాయని బాధితురాలు శ్రీదేవి తెలిపారు. అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేయడంతో మంటలు ఆర్పారు.

డీఈవోపై హైకోర్టులో పిటిషన్ దాఖలు

● సస్పెండ్ చేసిన డీఈవో ● హైకోర్టును ఆశ్రయించిన హెచ్‌ఎం
● విధుల్లోకి చేర్చుకోవాలని జిల్లా విద్యాశాఖకు హైకోర్టు ఉత్తర్వులు జారీ

చింతపల్లి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): నల్లగొండ డీఈవో బొల్లారం భిక్షపతిపై చింతపల్లి మండలంలోని నెల్వలపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం వేణుగోపాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. టీచర్‌ను వేధిస్తురన్న ఆరోపణలు రావడంతో డీఈవో క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి వేణుగోపాల్‌ను మార్చి 22న సస్పెండ్ చేశారు. దీంతో వేణుగోపాల్ విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. వేణుగోపాల్ పిటీషన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆయనను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ జిల్లా విద్యాశాఖకు హైకోర్టు ఈ నెల 3న ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను డీఈవో పాటించ నందున డీఈవోపై హెచ్‌ఎం ఈ నెల 15న కోర్టు ధిక్కరణ కేసు దాఖలు చేశారు. మొదట వేణుగోపాల్ చేసిన దాఖలు చేసిన పిటీషన్‌ను హైకోర్టు పరిశీలించి వీధుల్లోకి తీసుకోవాలని హైకోర్టు ఈ నెల 8న ఉత్వర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు డీఈవో కార్యాలయానికి ఈ నెల 9న అందాయి. ఈ విషయపై ఆంధ్రజ్యోతి డీఈఓ భిక్షపతిని వివరణ కోరడానికి యత్నించగా ఆయన స్పందించలేదు.

బెట్టింగ్‌కు పాల్పడుతున్న 8 మంది అరెస్టు

హుజూర్‌నగర్ ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న తెలంగాణ, ఏపీ ప్రాంతాలకు చెందిన ఎనిమిది మందిని సూరాపేట జిల్లా హుజూర్‌నగర్ పోలీసులు ఆదివారం ఎనిమిది మందిని అరెస్ట్ చేశారు. ఎస్‌ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం.. హుజూర్‌నగర్ ప్రాంతంలోని మేళ్లచెర్వు రాయనిగూడెం, విజయవాడలకు చెందిన ఎనిమిది మందిని అరెస్ట్‌చేసి కేసు నమోదు చేశామన్నారు. ఏపీకి చెందిన పొట్టి కోటయ్య, తెలంగాణకు చెందిన షేక్ ఖలీముద్దీన్, షేక్ అయూబ్‌పాషా, కొట్టెపంగు కాటయ్య, తొడేటి గోపీకృష్ణ, తిరుమలశెట్టి రామ్మోహన్‌రావు, సామల నర్సింహారెడ్డి, వాడపల్లి నర్సింహారావులు కొంతకాలం నుంచి ఆన్‌లైన్‌లో ఐపీఎల్ మ్యాచ్‌లకు బెట్టింగ్ పెడుతున్నారన్నారు. ఆదివారం పట్టణంలోని నల్లగొండ పాన్‌షాప్‌కు వచ్చి అందరూ కలిసి బెట్టింగ్ పెట్టి వచ్చిన డబ్బులు పంచుకుందామని పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు మ్యాచ్‌కు బెట్టింగ్ పెట్టగా, నిందితులను అరెస్టు చేసి వారిని నుంచి 8 సెల్‌ఫోన్లు, రూ.3,400లు సీజ్ చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్‌ఐ క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కట్టంగూరు మండలం కలిమెర గ్రామానికి చెందిన కట్ట రాజరాములు(65) ఈనెల 18వ తేదీన అమ్మనబోలు నుంచి అక్కెనపల్లికి చెందిన చిరబోయిన సత్యనారాయణ బైక్‌పై వెనుక కూర్చొని వస్తున్నాడు. ఆ సమయంలో సత్యనారాయణ బైక్‌ను అక్కెనపల్లికి చెందిన మరో ద్విచక్ర వాహనదారుడు ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బైక్ పైనుంచి కట్ట రాజరాములు అదుపుతప్పి కిందపడ్డాడు. దీంతో ఆయన తలకు బలమైన గాయాలయ్యాయి. రాజరాములును హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఈ నెల 19న రాత్రి మృతిచెందాడు. మృతుడు రాజరాములు కుమారుడు గిరిబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

వేములపల్లి, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన బయ్య నాగమ్మ, శీలం సైదులు తమ ట్రాక్టర్ల ద్వారా గ్రామ సమీపంలోని మూసీ వాగు నుంచి ఇసుకను తరలిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం అర్ధరాత్రి దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించి ట్రాక్టర్ యజమానులు బయ్య నాగమ్మతో పాటు ఆమె డ్రైవర్ అనిల్, మరో ట్రాక్టర్ ఓనర్ శీలం సైదులుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే వాళ్లా చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తామని ఎస్‌ఐ హెచ్చరించారు.

అధిక సాంద్రతతో అధిక దిగుబడి

(5వ పేజీ తరువాయి)

అధికంగా ఎదిగేలా చూడటంతో కాయలు సైతం ఎక్కువ వచ్చి దిగుబడి పెరుగుతుంది. ఈ విధానంలో రైతులు తక్కువ స్థలంలో ఎక్కువ పత్తి దిగుబడి సాధించి ఆదాయం సాధించవచ్చు.

ఎకరాకు 14 క్వింటాళ్ల మేర దిగుబడి

ప్రస్తుతం రైతులు 450గ్రాముల చొప్పున ఉండే పత్తి ప్యాకెట్లను ఎకరాకు 2 నుంచి 3 ప్యాకెట్ల విత్తనాలు విత్తుతున్నారు. అధిక సాంద్రత విధానంలో 5 నుంచి 6 ప్యాకెట్ల వరకు ఎకరా విస్తీర్ణంలో విత్తుతారు. దీంతో దిగుబడులు పెరిగి అధికంగా లాభాలు సాధించవచ్చని అధికారులు పేర్కొంటున్నారు. అధిక సాంద్రత విధానంలో ఎకరాకు 12 నుంచి 14క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడి సాధించే అవకాశం ఉంది. ఒకేసారి పత్తి తీత వల్ల కూడా గులాబీ రంగు, కాయతొలిచే పురుగుతో నష్టం కూడా ఉండదు. పత్తి తీత అనంతరం ఆరుతడి పంటలు కూడా సాగు చేయవచ్చు. దీంతో పంటల మార్పిడితో పాటు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంది. ఈ విధానంలో సాగుకు రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహకం ఇచ్చే అవకాశాలు ఉన్నాయి.

సాధారణ పత్తి సాగుకు భిన్నంగా

సాధారణ పత్తి సాగుకు భిన్నంగా అధిక సాంద్రత విధానంలో పత్తి సాగు చేయాలనేది ప్రభుత్వ యోచన. నల్లగొండ జిల్లాలో గత ఏడాది కంపసాగర్‌లో ఈ విధానంలో సాగు చేపట్టగా ఈ సారి కొండమల్లేపల్లితోపాటు యాదాద్రి, సూర్యాపేట జిల్లాలో మొత్తం 15వేల ఎకరాల్లో ఈ విధానం సాగు చేపట్టనున్నారు. వానాకాలంలో ఈ విధానంలో సాగు సఫలీకృతమైతే ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పెద్ద మొత్తంలో విస్తరించేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. వ్యవసాయశాఖ అధికారులు, శాస్త్రవేత్తలు 15వేల ఎకరాల్లో ప్రయోగాత్మకంగా ఈ సాగు చేపట్టి రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించి ప్రోత్సహించనున్నారు. సాధారణ పత్తి సాగుకు భిన్నంగా విత్తనాలు దగ్గర దగ్గర వేస్తే మొక్కల సంఖ్య పెరిగి అధిక దిగుబడి సాధ్యమవుతుంది. ఎర్ర నేలలు, చెల్క నేలలున్న గ్రామాలను ఎంపిక చేసుకొని అధికారులు ప్రయోగాత్మక సాగు చేపట్టనున్నారు. సహజ సాగు విధానంతో ఎకరా విస్తీర్ణంలో 5,555 నుంచి 7,400మొక్కలు ఉంటుండగా, 7క్వింటాళ్ల నుంచి 8క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తోంది. అదే అధిక సాంద్రత విధానంలో దగ్గర దగ్గరగా 29,629 మొక్కలు ఉంటుండగా, 12క్వింటాళ్ల నుంచి 14క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. సాధారణంగా జూన్‌లో పత్తి విత్తనాలు విత్తడం ద్వారా పంట దిగుబడికి 190రోజులు పడుతుంది. విడతల వారీగా ఐదు నుంచి ఆరుమార్లు పత్తి తీస్తారు. అదే అధిక సాంద్రత విధానంలో పంట దిగుబడి ఒకేసారి చేతికి వచ్చేస్తుంది. పంట కాలం కూడా 150 రోజుల నుంచి 170రోజులు ఉంటుంది. తెగులు లేకుండానే పంట ఒకేసారి చేతికి వస్తుంది.

అధిక సాంద్రత విధానం రైతులకు మేలు

అధిక సాంద్రత విధానం పత్తి రైతులకు ఎంతగానో ప్రయోజనకరంగా ఉంటుంది. రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం ఈ విధానం తీసుకు వచ్చింది. గత ఏడాది 5వేల ఎకరాల్లో అధిక సాంద్రత పత్తి సాగు చేశాం. దీంతో అధిక దిగుబడి వచ్చింది. ఈ సారి కూడా ప్రయోగాత్మకంగా చేపట్టి ఆ తరువాత పూర్తిస్థాయిలో విస్తరించాలని నిర్ణయించాం. అధిక సాంద్రతపై రైతులకు అవగాహన కల్పిస్తాం. ఈ విధానంలో తక్కువ భూమిలో ఎక్కువ దిగుబడి సాధ్యమవుతుంది. ఈ సాగు విధానంపై రైతులు అవగాహన పెంచుకోవాలి.

● పి.శ్రవణ్‌కుమార్, జేడీఏ నల్లగొండ

యథావిధిగా కొనసాగుతున్న ఎంపీఎల్

● విస్తరణకు పరిశ్రమ యత్నం
● గతేడాది జనవరిలో ప్రజాభిప్రాయ సేకరణ
● నిరసనలతో నిలిచిన పనులు



ఎంపీఎల్ పరిశ్రమ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు (ఫైల్‌ఫొటో)

చిట్యాలరూరల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఏర్పాటు చేసిన ఎంపీఎల్ స్టీల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ స్పాంజ్, ఐరన్ పరిశ్రమ యథావిధిగా కొనసాగుతోంది. పరిశ్రమను విస్తరించేందుకు యాజమాన్యం చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. కాలుష్యాన్ని వదిలే పరిశ్రమ ఉండవద్దని పరిశ్రమ విస్తరణ కోసం గతేడాది జనవరిలో చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణను సమీప గ్రామాల ప్రజలు అడ్డుకోవడంతో పనులు నిలిచాయి. దీంతో పరిశ్రమ విస్తరణ పనులను విరమించుకుని ఎప్పటిలానే నిర్వహించుకుంటున్నారు.

చిట్యాల మండలం వెలిమినేడు శివారులో పిట్టంపల్లి రోడ్డులో గల ఎంపీఎల్ స్టీల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ స్పాంజ్, ఐరన్ పరిశ్రమ ఉత్పత్తి సామర్థ్యాన్ని 60వేల టీపీఏ నుంచి 1.26 లక్షల టీపీఏకు పెంచేందుకు, అదేవిధంగా ఉత్పత్తి ఆధారిత విద్యుత్ ప్లాంటును 5 నుంచి 10 మెగావాట్లకు పెంచేందుకు గతేడాది జనవరి 18వ తేదీన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు నెల రోజులు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వారు అడ్డుకున్నారు. ఆ సమయంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఉన్న పరిశ్రమతోనే ప్రజల శరీరాల్లోని అవయవాలు చెడిపోవడం, వ్యవసాయ భూములన్నీ మసిబారుతుండటంతో రైతులు వ్యవసాయం చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక భూగర్భ జలాలు కలుషితమవుతూ బోర్ల నుంచి నీరు రంగు మారి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెలిమినేడు, బొంగోనిచెర్వు, పిట్టంపల్లి, పేరేపల్లితో పాటు చుట్టు పక్కల సమీప గ్రామాలు తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని పరిశ్రమ వద్ద ఆందోళన చేపట్టారు. ఆ సమయంలో ఉద్రిక్తతలు కూడా చోటుచేసుకున్నాయి. పోలీసులు జోక్యం చేసుకొని ప్రజలకు ఉన్నతాధికారులతో మాట్లాడించడంతో సమస్యల సద్దుమణిగింది. దీంతో పరిశ్రమ యాజమాన్యం విస్తరణ పనులను నిలివివేసి ఇతర ప్రాంతాల్లో చేపట్టాలని నిర్ణయించుకుంది. ఇక్కడ మాత్రం యథావిధిగానే పనులు కొనసాగుతున్నాయి.

కాలుష్య పరిశ్రమలతో ఇబ్బందులు



గ్రామాల నడుమ కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలు ఏర్పాటు చేయవద్దు. వాటితో ప్రజలకు తీవ్రహాని కలుగుతుంది. కాలుష్యంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రభుత్వం, అధికారులు వాటికి అనుమతి ఇవ్వవద్దు.

- తుమ్మల వెంకట్‌రెడ్డి, పిట్టంపల్లి, చిట్యాల

ఈ ఏడాది కష్టమే!

(5వ పేజీ తరువాయి)



తొండ గ్రామంలో శంకుస్థాపన చేసిన శిలాఫలకం

నిర్మాణానికి అవసరమైన టెండర్ పిలిచేందుకు ఆర్థిక శాఖ క్లియరెన్స్ రావాల్సి ఉందని అధికారులు తెలిపారు.

● హుజూర్‌నగర్ నియోజకవర్గానికి సంబంధించి గరిడేపల్లి మండలం గడ్డిపల్లి వద్ద సర్వే నెంబర్ 57లో 30 ఎకరాల భూమిని కేటాయించగా, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.

● కోదాడ నియోజకవర్గానికి సంబంధించి చిలుకూరు మండలం సీతారామపురం వద్ద సర్వే నెంబర్ 1151లో 22 ఎకరాల భూమిని కేటాయించారు.

● నకిరేకల్ నియోజకవర్గానికి కేటాయించిన స్కూల్‌ను కడపర్తి శివారులోని సర్వేనెంబర్లు 423 నుంచి 427 వరకు ఉన్న భూముల్లో 20 ఎకరాలు కేటాయించాలని నిర్ణయించారు. ఇక్కడ ఇంకా భూకేటాయింపులు, శంకుస్థాపన జరగాల్సి ఉంది.

● నాగార్జునసాగర్ నియోజకవర్గానికి కేటాయించిన రెసిడెన్షియల్ స్కూల్‌ను పెద్దవూర మండలం చలకుర్తిలోని ఎన్నెస్పీ స్థలాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇక్కడ 25 ఎకరాల వరకు భూమిని గుర్తించారు. కానీ, ఎన్నెస్పీ నుంచి భూకేటాయింపులు జరగాల్సి ఉంది. భూకేటాయింపులు జరిగాక, శంకుస్థాపన చేసి, టెండర్లు ఆహ్వానిస్తారని అధికారులు చెబుతున్నారు.

● మిర్యాలగూడ, దేవరకొండ నియోజకవర్గాలకు సైతం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను కేటాయిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఉగాది రోజున హుజూర్‌నగర్‌లో నిర్వహించిన సభలో ప్రకటించినా, ఇంకా కార్యరూపం దాల్చలేదు. సూర్యాపేట, భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలకు సైతం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను కేటాయించాల్సి ఉంది.

ఆధునిక ప్రమాణాలతో స్కూళ్లు

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ వర్గాలకు చెందిన పిల్లలకు ఐదో తరగతి నుంచి 12వ తరగతి వరకు సీబీఎస్‌ఈ సిలబస్‌తో నడిచేలా ఈ స్కూళ్లను ఏర్పాటుచేస్తున్నారు. ఒక్కో స్కూల్‌కు కనీసం 20 ఎకరాల భూమిని కేటాయిస్తున్నారు. 2,560 మంది విద్యార్థులు ఏక సమయంలో విద్యనభ్యసించేందుకు అవసరమైన రీతిలో భవనాలు నిర్మిస్తారు. ప్రతీ స్కూల్‌కు 120 మంది టీచర్లను నియమిస్తారు. తరగతి గదులు, డిజిటల్ క్లాస్‌రూమ్స్ ఏర్పాటు చేస్తారు. అదేవిధంగా అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్‌ను ప్రత్యేకంగా నిర్మిస్తారు. 5వేల వరకు పుస్తకాలు, 60 కంప్యూటర్లతో లైబ్రరీని ఏర్పాటు చేస్తారు. ఏక సమయంలో 900 మంది భోజనం చేసేలా ప్రత్యేకంగా డైనింగ్‌హాల్‌ను నిర్మిస్తారు. పిల్లలకు, టీచర్లకు వేర్వేరుగా డార్మెటరీలు, ప్రత్యేకంగా ఆడిటోరియం, ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియాలు, హెల్త్‌సెంటర్‌ను నిర్మిస్తారు. ఇలా ప్రతీ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చిన తర్వాతే స్కూళ్లను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో ఈ స్కూళ్లలో తరగతుల ప్రారంభానికి కనీసం ఇంకో ఏడాది ఆగాల్సి ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు.

బాలుడి మృతదేహం లభ్యం

సూర్యాపేటరూరల్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): స్నేహితులతో కలిసి సరదాగా బావిలో ఈతకు వెళ్లిన బాలుడి మృతదేహం లభ్యమైంది. సూర్యాపేట మండలం కేసారం గ్రామానికి చెందిన పల్లె వెంకన్న, లలిత దంపతుల కుమారుడు మహేందర్(10) స్థానిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. అయితే శనివారం తన తమ్ముడు వేణు, మరో ఇద్దరి స్నేహితులతో కలిసి గ్రామ శివారులో ఉన్న బావి వద్దకు వెళ్లారు. వీరిందరికీ ఈత రానందున బావి ఒడ్డున కూర్చుని స్నేహితులు ఈత కొడుతుంటే చూస్తున్నారు. మనం కూడా ఈత కోడదామని అన్నదమ్ములు మహేందర్, వేణు ఒకేసారి బావిలోకి దూకారు. ఇది గమనించిన స్నేహితులు వెంటనే తమ్ముడు వేణును ఒడ్డుకు చేర్చారు. అప్పటికే మహేందర్ నీటిలో మునిగిపోయాడు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు, ఫైర్ సిబ్బంది ఘటటా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బావిలో నీరు ఎక్కువగా ఉండటంతో ఐదు మోటార్లతో ఆదరు గంటల పాటు నీటిని తోడి ఆదివారం తెల్లవారుజామున బాలుడి మృతదేహాన్ని వెలికి తీసి కుటుంబసభ్యులకు అప్పగించారు. అప్పటివరకు కళ్లెదుట కేరింతలు కొట్టిన కుమారుడు బావిలో విగతజీవిగా లభ్యం కావడంతో తల్లితండ్రులు రోదనలు మిన్నంటాయి

ప్లీనరీని విజయవంతం చేయాలి

తిప్పర్తి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ సీతాఫల్‌మండిలో సోమవారం నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి రామకృష్ణ పిలుపునిచ్చారు. మండలంలోని ఉద్యమకారులు ప్లీనరీకి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలైన 250గజాల ఇంటిస్థలం, రూ.25వేల పింఛన్ అమలుతో పాటు కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఆంధ్రజ్యోతి ****
నల్లగొండ
నకిరేకల్, మునుగోడు
8 www.andhrajyothy.com ● సోమవారం 21 ఏప్రిల్ 2025

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

నాంపల్లి, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): నాంపల్లి మండల పరిధిలోని వడ్డపల్లి గ్రామానికి చెందిన వట్టికోటి శేఖర్ కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నాంపల్లి మాజీ ఎంపీపీ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి వారి కుటుంబసభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో వడ్డపల్లి మాజీ సర్పంచ్ నగేష్ లీలప్రియ, నాయకులు సుధాకర్, నర్సింహ, సత్తయ్య, పాండు, వెంకటయ్య, యాదయ్య, శ్రీశైలం, నరేష్ పాల్గొన్నారు.

వేసవిలో జాగ్రత్తగా ఉండాలి

శ్వేత, వైద్యాధికారి, శాలిగౌరారం



ఇంటర్వ్యూ Interview

వేసవికాలంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని శాలిగౌరారం మండల వైద్యాధికారి డాక్టర్ పి.శ్వేత అన్నారు. ఆదివారం ఆమె ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. (శాలిగౌరారం, ఆంధ్రజ్యోతి)

ఆంధ్రజ్యోతి: మండలంలో ఎన్ని ప్రాథమిక ఆరోగ్య సబ్‌సెంటర్లు ఉన్నాయి?

వైద్యాధికారి: మండలంలో 9 ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్లు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయా?

వైద్యాధికారి: శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఒక కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఒక స్టాఫ్ నర్స్, 8మంది ఏఎన్ఎంలు పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: వేసవిలో ఎలాంటి దుస్తులు ధరించాలి?

వైద్యాధికారి: మెత్తటి పలుసగా ఉండే కాటన్ తెల్లటి దుస్తులను ధరించాలి. పాలిస్టర్ బిగుతుగా ఉండే దుస్తులను ధరించకూడదు.

ఆంధ్రజ్యోతి: వడదెబ్బ లక్షణాలను ఎలా గుర్తిస్తారు?

వైద్యాధికారి: తీవ్రమైన తలనొప్పితో కూడిన జ్వరం, వాంతులు, కండరాల తిమ్మిర్లు, మూత్ర విసర్జన తగ్గిపోవడం, వేగవంతమైన శ్వాస వంటివి ఉంటే వెంటనే స్థానిక డాక్టర్‌ను సంప్రదించి చికిత్స పొందాలి.

ఆంధ్రజ్యోతి: వడదెబ్బకు గురికాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

వైద్యాధికారి: ఈ వేసవిలో ఉదయం 9నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకూడదు. ఏమైనా పనులు ఉంటే ఉదయం, సాయంత్రమే చేసుకోవాలి. ఎండలో కఠినమైన పనులు చేయకూడదు. మధ్యాహ్నం వేళలో తప్పనిసరిగా బయటకు వెళ్లాలనుకుంటే గొడుగు తీసుకొని వెళ్లాలి.

ఆంధ్రజ్యోతి: ఎలాంటి ఆహారం తీసుకోవాలి?

వైద్యాధికారి: మంచినీళ్లు, కొబ్బరినీళ్లు, మజ్జిగ, నిమ్మరసం, పాలు, లస్సీ, ఓఆర్ఎస్ ద్రవ పదార్థాలు తీసుకోవాలి. నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహర పదార్థాలు వంటివి ఎక్కువగా శక్తిని ఇస్తాయి. కూరగాయలు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకుంటే చాలా మంచిది.

ఆహ్లాదం కరువు





అంబేడ్కర్ పార్కులో ఖాళీ మద్యం సీసాలు, బీడు భూమిగా దర్శనమిస్తున్న వివేకానంద పార్కు

- కళతప్పిన పార్కులు
- బోర్డులకే పరిమితమైన పట్టణ ప్రకృతి వనాలు
- నేటికీ ప్రారంభించని వైనం
- అధికారుల్లో చిత్తశుద్ధి కరువు

(ఆంధ్రజ్యోతి - చండూరు)

కళ తప్పిన పార్కులు, బోర్డులకే పరిమితమైన పట్టణ ప్రకృతి వనాలు వెరసి పట్టణ ప్రజలకు ఆహ్లాదం కరువైంది. సరదాగా కాసేపు గడిపేందుకు ఎటూ వెళ్లలేని పరిస్థితి. పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచాలన్న సంకల్పంతో గత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన పట్టణ ప్రకృతి వనాలు నిరుపయోగంగా మారాయి. 2020లో చండూరు మునిసిపాలిటీలో పట్టణ ప్రకృతివనాలను తీర్చిదిద్దేందుకు రూ. కోట్లు ఖర్చు చేసినా.. ప్రయోజనం కనిపించడం లేదు. అధికారులు మొదట హడావుడి చేసినా వాటి నిర్వహణపై పట్టింపు లేకుండాపోయింది. వాటి చుట్టూ ఏర్పాటు చేసిన ముళ్ల కంచె పూర్తిగా ధ్వంసమైపోవడంతో పశువుల సంచారం పెరిగి మొక్కలు కనిపించకుండానే పోయాయి. ఫలితంగా రూ.లక్షల ప్రజాధనం వృథాగా మారింది. పట్టణానికి కిలోమీటరు దూరంలో పార్కులను ఏర్పాటు చేయడంతో అటు ఎవరూ వైపు వెళ్లడానికి కూడా ఆ సక్తి చూపడం లేదు. ప్రకృతివనాల నిర్వహణకు వాటర్ ట్యాంకులు, మల్టీపర్పస్ వర్కర్లను నియమించినా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. కేవలం బోర్డులు మాత్రమే ఏర్పాటు చేసి హరితహారం ఖాతా లో వేసుకున్నారనే ఆరోపణలున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. రాజుల సొమ్ము రాళ్లపాలు అన్నట్లుగా పట్టణంలో ప్రకృతి వనాల తీరు కనపడుతుంది.



ప్రారంభానికి నోచుకోని నేతాజీ పార్కు

కళతప్పిన వివేకానంద పార్కు

పచ్చదనంతో కళకళలాడాల్సిన ప్రకృతి వనాలు బీడు భూములను తలపిస్తున్నాయి. ఆర్డీవో కార్యాలయం సమీపంలోనే వివేకానంద పార్కును రూ.15 లక్షలతో నిర్మించారు. వాటి నిర్వహణకు రెండు బో ర్లు వేసినా భూగర్భజలాలు లేకపోవడంతో.. ఏర్పాటు చేసిన మొక్కలు పూర్తిగా ఎండిపోయాయి. దీనికి తోడు అధికారుల ముందస్తు ప్రణాళిక, పర్యవేక్షణ లేకపోవడంతో, ప్రారంభించక ముందే లోపల పిచ్చి మొక్కలు పెరిగి ఒక్క మొక్క బతకలేదు. స్థలం చుట్టూ ఏర్పాటు చేసిన కంచె, స్తంభాలు, విలువైన తీగలు, గేట్లను గుర్తు తెలియని దొంగలు అపహరించుకుపోతున్నారు. మొక్కలు లేని వనాలుగా మారాయి.

అలంకారప్రాయంగా పార్కు

నేతాజీ సుభాష్‌చంద్రబోస్ పార్క్‌కు రూ.30లక్షలతో నిర్మించారు. రకరకాల మొక్కలతో సుందరంగా తీర్చిదిద్దారు. కానీ ప్రారంభించలేదు. డాక్టర్ అంబేడ్కర్ పార్కును రూ.20లక్షలతో నిర్మించి చుట్టూ కంచె, గేటు పెట్టి మొక్కలు పెంచి అలాగే వదిలేశారు.

మందుబాబులకు అడ్డాగా.. పందులకు ఆవాసంగా..

పార్కులకు ఏర్పాటు రక్షణ కంచె దెబ్బ తినడం, ప్రధాన గేటుకు కింద భాగం ఖాళీగా ఉండటంతో పదుల సంఖ్యలో పందులు అక్కడే సేద తీరుతున్నాయి. కొందరు పందుల పెంపకందారులు పోటీపడి ఏకంగా ప్రకృతివనం సమీపంలో వాటిని తెచ్చి వదిలేస్తున్నారు. చెట్ల నీడలో సంచరిస్తున్న పందులు కాస్త అక్కడే సంతతి పెంచుకుంటూ ప్రకృతి వనాన్ని దుర్గంధభరితంగా మార్చేస్తున్నాయి. అంబేడ్కర్ పార్కు, నేతాజీ పార్కు సమీపంలో శ్మశాన వాటికలు ఉన్నాయి. మందుబాబులకు అడ్డాగా మారాయి. దీంతో పట్టణ ప్రజలు అటు వైపు కన్నెత్తి చూడటం లేదని విమర్శలు వస్తున్నాయి. అధికారులు దృష్టి సారించి మందుబాబులు, పందుల బారి నుంచి ప్రకృతి వనాన్ని పరిరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

పచ్చదనమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటాం



పట్టణంలో ఉన్న పార్కులు ప్రారంభించి, వాటి పై ప్రత్యేక దృష్టి సారిస్తాం. ప్రకృతి వనాల్లో మొక్కలు ఎండిపోయినట్లు మా దృష్టికి వచ్చింది. క్షేత్రస్థా యిలో పరిశీలించి, పచ్చదనమే లక్ష్యంగా మొక్కలు పెంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం.

-పుష్పలత, మునిసిపల్ కమిషనర్, చండూరు

చెర్వుగట్టులో సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్ పూజలు



రామలింగేశ్వరుడిని సన్నిధిలో పూజల్లో పాల్గొన్న రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు జితేందర్

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి మండలంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రాన్ని కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఆదివారం సందర్శించారు. స్వామివారి మూలమూర్తిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాశస్త్యాన్ని అర్చకులు జితేందర్‌కు వివరించి వేదాశీర్వచనం చేశారు. కార్యక్రమంలో సేవాదళ్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు మేకల సాగర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మంఖల దాస్, నాయకులు రేణుకుమార్, లిక్కి వెంకట్‌రెడ్డి, కాయల శ్రీనివా స్‌రెడ్డి, గిరి, రేణుక, సన్నాయిల శ్యాంసుందర్, ఆసిఫ్, ఆరీద్, శంకర్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

జేడీ వాన్సన్ పర్యటనను అడ్డుకుంటాం



పిట్టంపల్లిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మల్లం మహేష్

చిట్యాలరూరల్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): పాడి పరిశ్రమ, వ్యవసాయం, చేపలు పట్టడం వంటి అసమాన ఒప్పందాల కోసం ఈ నెల 21న భారత్ పర్యటనకు విచ్చేస్తున్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్సన్ గో బ్యాక్ అనే నినాదంతో నిరసనలు తెలుపుతామని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు. చిట్యాల మండలం పిట్టంపల్లిలో ఆదివారం నిర్వహించిన డీవైఎఫ్ఐ మండల మహాసభకు ఆయన హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్వేచ్ఛ, వాణిజ్యం పేరుతో ఒప్పందాలు చేసుకుని అమెరికా సామ్రాజ్యవాదం ముందు భారతదేశం లొంగేలా చేస్తోందని విమర్శించారు. ఒకవైపు సుంకాల పెంపుతో అమెరికా ప్రపంచ వాణిజ్య యుద్ధం తీసుకువస్తుంటే అలాంటి దేశంతో ఒప్పందాలు కుదుర్చుకోవడమేమిటని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు నరేష్, మహేష్, పరమేష్, కిరణ్, నర్సింహ, గోపాల్, లింగస్వామి, సతీష్, ఉపేందర్, రామలింగం, మచ్చేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నోముల పాఠశాల వార్షికోత్సవం



వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

నకిరేకల్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): నకిరేకల్ మండలం నోముల ప్రాథమిక పాఠశాలలో ఆదివారం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ చెవుగోని రజిత శ్రీనివాస్, ఏఎంసీ చైర్‌పర్సన్ మంజుల మాధవరెడ్డి, ఎంఈవో నాగయ్య, మండల నోడల్ అధికారి వీరారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్‌రావు, ఏఏపీసీ చైర్మన్ గౌతమి పాల్గొన్నారు.

శివాలయ కమిటీ ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న కేతేపల్లి శివాలయ కమిటీ చైర్మన్ జేజయ్య

కేతేపల్లి, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): కేతేపల్లిలోని శంభులింగేశ్వరస్వామి దేవాలయ కమిటీ సభ్యులు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆదివారం ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు ఎస్.జేజయ్యతో పాటు ఇతర కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో ఆలయ శాశ్వత సభ్యులు, పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఏళ్ల అశోక్‌రెడ్డి, చందా రామ్మూర్తి, వడ్డె వీరారె డ్డి, జె.వెంకటనర్సయ్యయాదవ్, బీరం జాన్‌రెడ్డి, ఎం.కరుణాకర్‌రెడ్డి, ఎ.రవీంద్రాచారి, వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు

- జిల్లాలో ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



నల్లగొండలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకుడు ఎల్వీయాదవ్ తదితరులు

నల్లగొండ, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): నారా చంద్రబాబునాయుడు విజన్ ఉన్న నాయకుడని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన చేసిన కృషి వల్లే హైదరాబాద్‌కు ప్రపంచస్థాయిలో గుర్తింపు లభించిందని టీడీపీ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి ఎల్వీయాదవ్ అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పుట్టిన రోజు సందర్భంగా జిల్లా కేంద్రంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసిన అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎల్వీయాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు నిండునూరేళ్ల ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు తుమ్మల మధుసూదన్‌రెడ్డి, నాయకులు కూరెళ్ల విజయ్‌కుమార్, గుండు వెంకటేశ్వర్లు, సిద్ది క్, గోపాల్, దయాకర్, క్రాంతికుమార్, స్వరాజ్, కొండల్, మధుసూదన్‌రెడ్డి, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి, గట్టుప్పల్, చిట్యాల, మునుగోడులో చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను టీడీపీ నాయకులు నిర్వహించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు వేడుకలు నిర్వహించారు. అనంతరం అనాథాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. నార్కట్‌పల్లిలో నాయకులు రుద్రవరం యాదగిరి, లింగాల యాదయ్య, బందారపు శివ, చింత లక్ష్మణ్, సత్తయ్య పాల్గొన్నారు. గట్టుప్పల్‌లో పార్టీ మండల అధ్యక్షులడు గడ్డం కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యులు ఎండీ షరీఫ్, నాంపల్లి, మర్రిగూడ, మునుగోడు టీడీపీ మండలాల అధ్యక్షులు మొగుదల పార్వతమ్మ, దోమల వెంకన్న, పందుల రాములు, నాయకులు పుప్పల యాదయ్య, వేణుగోపాల్‌రెడ్డి, వెంకటేశం పాల్గొన్నారు. చిట్యాలలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు రుద్రవరం యాదగిరి, కొంపెల్లి అశోక్, సైదులు, సత్తయ్య, చిన్నలింగయ్య పాల్గొన్నారు. మునుగోడులో బాణసంచా కాల్చి సంబరాలను నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పందుల రాములు, పొడపంగి సైదులు, పందుల చిన్న నర్సింహ, ఐ.ప్రకాష్, బోయపల్లి నర్సింహ, థామస్, సైదులు, దశరథ పాల్గొన్నారు.

ఘనంగా చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలు



చెర్వుగట్టు రామలింగేశ్వరుడిని దర్శించుకున్న చిరుమర్తి లింగయ్య


నార్కట్‌పల్లి, చిట్యాల, కట్టంగూరు, నకిరేకల్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఆయన ఆరోగ్యంగా ఉండాలని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయించారు. చిరుమర్తి లింగయ్య మళ్లీ ఎమ్మెల్యేగా గెలవాలని ఆకాంక్షించారు.

నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానాన్ని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సందర్శించారు. తన జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వరశర్మ చిరుమర్తి లింగయ్యకు వేదాశీర్వచనం చేశారు. అనంతరం నార్కట్‌పల్లిలోని తన నివాసంలో జరిగిన జన్మదిన వేడుకలకు పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీమాజీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి నాయకులు మేకల రాజిరెడ్డి, యానాల అశోక్‌రెడ్డి, కొండూరు శంకరయ్య, బద్దం వరలక్ష్మీరాం రెడ్డి, భాషపాక రవికుమార్, కనుకు అంజయ్య, బత్తుల అనంత రెడ్డి, యానాల కృష్ణారెడ్డి, చిరుమర్తి యాదయ్య, పసునూరి శ్రీనివాస్, దోసపాటి విష్ణు, కమ్మంపాటి వెంకటయ్య, కర్నాటి ఉపేందర్, కొమ్ము గిరి, మేకల కరుణాకర్‌రెడ్డి, వంపు శివ, బిక్షం, నరేష్, మహేష్, దేవేందర్, శ్రవణ్ పాల్గొన్నారు.

చిట్యాలలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని కనకదుర్గ ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మునిసిపల్ మాజీ వైస్‌చైర్మన్ కూరెల్ల లింగస్వామి, నాయకులు పొన్నం లక్ష్మయ్య, ఆవుల అయిలయ్య, వెంకటేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూరులో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తరాల బలరాం, నాయకులు పోగుల నర్సింహ, పెద్ది బాలనర్సింహ, బెల్లి సుధాకర్, వడ్డే సైదిరెడ్డి, వీరెల్లి ప్రసాద్, జానీపాషా, రెడ్డిపల్లి మనోహర్, నోముల వెంకటేష్ యాదయ్య, నర్సింగ్ సరితరవి, రాములు, నగేష్, సైదులు, శ్రీను, నర్సింహ, కన్నయ్య, జనార్ధన్ పాల్గొన్నారు.

నకిరేకల్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. చిరుమర్తికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నకిరేకల్ మునిసిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ మాద ధనలక్ష్మినగేష్, కౌన్సిలర్ పల్లె విజయ్, పెండెం సదానందం, సోమ యాదగిరి, సామ శ్రీనివాస్‌రెడ్డి, రాచకొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



లింగయ్యకు జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న కొండూరు శంకరయ్య, బీఆర్ఎస్ నాయకులు

ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

చండూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మలిదశ తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమకారులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుడు కళ్లెం సురేందర్‌రెడ్డి కోరారు. ఆదివారం చండూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలం ఇచ్చి ఇళ్ల నిర్మించి ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, వృద్ధాప్యంలో ఆర్థిక భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఉద్యమకారులకు 20 శాతం ప్రత్యేక వాటా కేటాయించాలని అన్నారు.

స్విమ్మింగ్ పూల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- నల్లగొండ ఆర్డీవో అశోక్‌రెడ్డి



స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభిస్తున్న ఆర్డీవో అశోక్‌రెడ్డి

నల్లగొండ కల్చరల్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): స్విమ్మింగ్ పూల్‌ను పట్టణ ప్రజలు, క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో అశోక్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన సిమ్మింగ్ పూల్‌ను ఆదివారం ఆయన లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. వేసవి తీవ్రతను తట్టుకునేందుకు పట్టణ ప్రజలు, బాల బాలికలు, క్రీడాకారులు ఉపశమనం పొందేందుకు ఈత కొట్టేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. స్విమ్మింగ్ పూల్‌ను మూడు నెలల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. సిమ్మింగ్ పూల్‌లో నిబంధనలు పాటిస్తూ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో కుంభం నర్సిరెడ్డి, సిమ్మింగ్ పూల్ ఇన్‌చార్జి నజీర్, బాల్ బ్యాడ్మింటన్ కోచ్ నారాయణ పాల్గొన్నారు.

7న వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం



వార్షికోత్సవ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, ఏప్రిల్ 20, (ఆంధ్రజ్యోతి): నకిరేకల్‌లోని గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా మే 7వ తేదీన స్వామివారి వార్షికోత్సవ కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మోపూరి చంద్రమౌళి తెలిపారు. నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే వీరేశం నివాసంలో ఆదివారం ఆలయ వార్షికోత్సవ కరపత్రాలను ఎమ్మెల్యే వీరేశం ఆవిష్కరించారు. మే నెల 5, 6 తేదీల్లో వివిధ పూజా కార్యక్రమాలు, 7వ తేదీన స్వామి వారి వార్షికోత్సవ కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ చెవుగోని రజిత శ్రీనివాస్, కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్, యాసారపు లక్ష్మి వెంకన్న, ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు సంకోజు నారాయణ, ప్రధాన కార్యదర్శి భిక్షమాచారి, సభ్యులు కృష్ణమాచారి, మురళి, నాగాచారి, సత్యనారాయణ, యజ్ఞాచారి, రవీంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

24 సంవత్సరాల తర్వాత కలిశారు

- ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కట్టంగూరులో విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కట్టంగూరు, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): కట్టంగూరులోని జడ్పీ హైస్కూల్‌లో 2001-02 విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా అనారోగ్యంతో మరణించిన స్నేహితుల కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.20వేల చొప్పున, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న స్నేహితుల కుటుంబాలకు రూ. 5 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు.

కార్యక్రమంలో అ ప్పటి ఉపాధ్యాయులు కొమ్ము శ్రీనివాస్, రంగారెడ్డి, లింగారెడ్డి, యాదగిరిరెడ్డి, శోభరాణి, రమాదేవి, పద్మజలతో పూర్వవిద్యార్థులు బిక్షపతి, చెరుకు రవి, మేడి శ్రీను, చింతపల్లి యాదగిరి, రామలింగయ్య, దేవిక, మమత, కవిత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల రూరల్: చిట్యాల మండలంలోని ఉరుమడ్ల జడ్పీ హెచ్ఎస్ 1998-99 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 25 సంవత్సరాలు పూర్తి కావడంతో సిల్వర్ జూబ్లీ పేరిట నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఆనాటి గురువులు, విద్యార్థులు హాజరయ్యారు. వివిధ కారణాలతో చనిపోయిన ఉపాధ్యాయులు, మిత్రులకు సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీనర్సింహరావు, రాంప్రసాద్, కుకడాల గోవర్ధన్, పాలకూరి నోములు, యోగేంద్రనాథ్‌లను సన్మానించారు.



ఉపాధ్యాయులతో ఉరుమడ్ల జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు

చికెన్ ధరలు
గుడ్డు డజన్ ధర : 66

జిల్లా	లైవ్	డ్రస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.162	240	270
సూర్యాపేట	రూ.165	220	250
నల్లగొండ	రూ.142	206	234

ఉష్ణోగ్రత గరిష్ఠం 40.0 । కనిష్ఠం 24.4



అధిక సాంద్రతతో దిగుబడి



- సాధారణ సాగుతో పోలిస్తే ఎక్కువ మొక్కలు
- తక్కువ భూమిలో ఎక్కువ విత్తనాలు
- తొలుత ప్రయోగాత్మకంగా 15వేల ఎకరాల్లో సాగు
- ఉమ్మడి జిల్లాలో విస్తీర్ణం పెంచేందుకు దృష్టిసారించిన వ్యవసాయశాఖ
- అధిక దిగుబడులు సాధించడమే లక్ష్యం

నల్లగొండ, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): అధిక సాంద్రత పత్తి సాగుపై ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యవసాయశాఖ దృష్టిసారించింది. ఎక్కువ విత్తనాలు విత్తి, అధిక దిగుబడి సాధించేలా అధిక సాంద్రత పత్తి సాగుకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. ఉమ్మడి జిల్లాలో 15వేల ఎకరాల్లో తొలుత ప్రయోగాత్మక సాగు చేపట్టనున్నారు.

గత ఏడాది నల్లగొండ జిల్లా కంపసాగర్‌లోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో 5వేల ఎకరాల్లో అధిక సాంద్రత పత్తి సాగు చేయగా మంచి ఫలితాలు వచ్చాయి. తక్కువ స్థలంలో ఎక్కువ పత్తి విత్తనాలు వేసి దిగుబడి సాధించడం దీని లక్ష్యం. ఈ పద్ధతిలో మొక్కల మధ్య దూరం తక్కువగా ఉండి ఎక్కువ కాయలు వచ్చేలా యజమాన్య పద్ధతులు పాటిస్తారు. వాస్తవానికి పత్తి సాగులో మొక్కల మధ్య దూరం ఎక్కువగా ఉంటుంది. అయితే అధిక సాంద్రత విధానంలో విత్తనాలు దగ్గర వేసి మొక్కలు మిగతా 7వ పేజీలో...

యంగ్ ఇండియా రెసిడెన్షియల్

ఈ ఏడాది కష్టమే!



నల్లగొండ జిల్లా కేంద్రంలో శంకుస్థాపనకే పరిమితమైన యంగ్ ఇండియా స్కూల్

- ఇంకా నిర్మాణాలు ప్రారంభంకాని పాఠశాలలు
- స్థలసేకరణ, ఫైనాన్స్ క్లియరెన్స్ దశలోనే పలు స్కూళ్లు
- ఉమ్మడి జిల్లాకు ఇప్పటికే ఏడు పాఠశాలలు మంజూరు
- మరో రెండింటికి హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి
- మిగిలిన మూడూ త్వరలో మంజూరయ్యే అవకాశం

'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మా బ్రాండ్.. పిల్లలందరికీ తారతమ్యాల్లేకుండా అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నాం. ప్రస్తుతానికి నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేస్తూ క్రమేపీ వీటిని మండలస్థాయికి విస్తరిస్తాం.' అని సీఎం రేవంత్‌రెడ్డి మొదలు మంత్రులు, ఎమ్మెల్యేలంతా చెబుతున్న మాట ఇది. అయితే ఈ స్కూళ్లు 2025-26 విద్యాసంవత్సరానికి అందుబాటులోకి వచ్చే అవకాశం లేదు.

● ఆంధ్రజ్యోతిప్రతినిధి, నల్లగొండ

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తూ ఈ స్కూళ్ల గురించి స్వయంగా గొప్పగా చెబుతుంటే విద్యార్థులు, తల్లిదండ్రుల్లో వీటిపై భారీ అంచనాలు పెరిగాయి. ఈ విద్యాసంవత్సరంలో అడ్మిషన్లు ఎలా పొందాలంటూ తల్లిదండ్రులు ఆరా తీస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఈ స్కూళ్లను మంజూరు చేయడంతో పాటు, నిర్మాణాలకు స్థలాలు, నిధుల కేటాయింపులు, శంకుస్థాపనలు జరిగినా ఆర్థిక శాఖ క్లియరెన్స్‌లు రాకపోవడం, టెండర్ల దశ ముగియకపోవడం తదితర కారణాలతో ఒక్క స్కూల్ కూడా నిర్మాణం ప్రారంభం కాలేదు. ఈ పరిస్థితుల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఉమ్మడి జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు అందుబాటులోకి వచ్చే అవకాశం లేదు. ప్రభుత్వం నిర్లిప్తత వహించకుండా ఇప్పటి నుంచైనా వేగంగా పనులు చేపట్టి, వచ్చే విద్యాసంవత్సరానికైనా వీటిని అందుబాటులోకి తీసుకురావాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఉమ్మడి జిల్లాకు ఏడు స్కూళ్లు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇప్పటివరకు ఏడు నియోజకవర్గాలకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు మంజూరయ్యాయి.

● నల్లగొండలో గంధవారిగూడెం వద్ద మెడికల్ కళాశాల వెనకభాగంలో 25ఎకరాల భూమిని అందుకు కేటాయించగా, రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.

● మునుగోడు నియోజకవర్గానికి కేటాయించిన స్కూల్‌ను తొలుత కల్వకుంట్లలో నెలకొల్పాలని నిర్ణయించి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అయితే నియోజకవర్గ కేంద్రంలోనే స్కూల్ ఏర్పాటు చేస్తే సబబుగా ఉంటుందనే ఆలోచనతో తాజాగా, మునుగోడులోని సర్వేనెంబర్లు 75, 78లో ఉన్న ప్రభుత్వ భూమిని అందుకోసం పరిశీలించారు. ఈ భూకేటాయింపులు జరిగాక, టెండర్లు చేపట్టి పనులు ప్రారంభించాలని నిర్ణయించారు.

● తుంగతుర్తి నియోజకవర్గానికి సంబంధించి తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో సర్వేనెంబర్ 98లో 20 ఎకరాల భూమిని కేటాయించగా, ఎమ్మెల్యే మందుల సామేలు ఈ పాఠశాలకు శంకుస్థాపన చేశారు. ఈ స్కూల్ భవన మిగతా 7వ పేజీలో...



నల్లగొండ మరియరాణి చర్చిలో ప్రార్థనలు చేస్తున్న ఫాదర్లు

భక్తిశ్రద్ధలతో ఈస్టర్

నల్లగొండకల్చరల్, కేతేపల్లి, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): జిల్లాలో మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం క్రైస్తవులు ఈస్టర్ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులు చర్చీల్లో శనివారం అర్థరాత్రి, ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం సిలువ వేసిన ఏసుక్రీస్తు ఆ తర్వాత సమాధి అవుతారు. సిలువ నుంచి సమాధిలోకి చేరిన మూడో రోజు (ఆదివారం) ఏసుక్రీస్తు సమాధి నుంచి పునరుత్థానం (ప్రాణాలతో బయటకు రావడం) చెందిన సందర్భంగా క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన రోజు. దీనిని క్రైస్తవులు ఈస్టర్‌గా నిర్వహించుకోవడం ఆనవాయితీ.

జిల్లా కేంద్రంలోని తెలుగు బాపిస్టు చర్చి, మరియ రాణి క్రైథెడికల్ చర్చిలతో పాటు పలు చర్చిల్లో ఆదివారం ఈస్టర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఫాస్టర్స్ ఏస్తుక్రీస్తు పునరుత్థానం పొందిన అంశాన్ని ప్రస్తావిస్తూ ఆరాధనలు, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్యయర్స్ పాడిన భక్తి గీతాలు మారుమ్రోగాయి. కార్యక్రమంలో సంఘ పెద్దలు కిస్టఫర్, విలియం, మోజెస్‌తో పాటు క్రైథిడల్ చర్చిలోని, మరియ రాణి పీఠాధిపతి దమన్ కుమార్, విచారణ గురువు తుమ్మ జోసఫ్, సంఘ పెద్దలు శౌరీ రాజు, కిరణ్, రజనీకాంత్, పసల శౌరయ్య తదితరులు పాల్గొన్నారు.

● కేతేపల్లి మండలంలోని ఇనుపాముల, రాయపురం, బీమారం, కేతేపల్లి చర్చిలు క్రీస్తు భక్తిగీతాలతో మార్మోగాయి. కేతేపల్లి జపమాల మాత చర్చిలో ప్రార్థనల సందర్భంగా చర్చి ఫాదర్ ఫ్రాంచీస్ మాట్లాడుతూ పాపాల నుంచి ప్రజలను విముక్తులను చేసేందుకే ఏసుప్రభువు శిక్ష అనుభవించి పునర్జన్మించాడని తెలిపారు. ఏసు బోధనలను అనుసరించి ప్రతి వారూ తమతోటి వారికి సహాయపడాలన్నారు.



కేతేపల్లి చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న ఫాదర్ ఫ్రాంచీస్

ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు ప్రారంభం

నల్లగొండ, రూరల్ ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఓపెన్ ఇంటర్‌కు 1,813 మంది విద్యార్థులకు 1,545మంది హాజరయ్యారు. అదేవిధంగా మధ్యాహ్నం జరిగిన అరబిక్ పరీక్షకు 42 మందికి 32 మంది హాజరయ్యారు. ఓపెన్ టెన్త్ పరీక్షకు 1,310 మందికి 1,137 మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు చందంపేటకు మంత్రి పొంగులేటి

నల్లగొండ, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): చందంపేట మండలంలో భూభారతి చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం హాజరుకానున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10.30గంటలకు ఆయన చందంపేటకు చేరుకొని 12గంటల వరకు నిర్వహించే అవగాహన సదస్సులో పాల్గొంటారని తెలిపారు. అనంతరం రంగారెడ్డి జిల్లాకు వెళ్తారని, ఈ అవగాహన సదస్సుకు రైతులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కలెక్టర్ కోరారు.

'భూభారతి'తో రైతులకు బహుళ ప్రయోజనాలు

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): భూభారతి చట్టంతో రైతులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఆదివారం నల్లగొండ మండలం దోమలపల్లి గ్రామంలో భూభారతిపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ధరణిలో ఎలాంటి సవరణలు చేసే అవకాశం ఉండేది కాదని, భూభారతిలో రికార్డులను అప్‌డేట్ చేసే అవకాశం ఉందన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన మీదటే భూముల రిజిస్ట్రేషన్ అవకాశం భూభారతిలో ఉందన్నారు. ధరణిలో అనుభవదారు కాలం లేదని, భూభారతిలో అనుభవదారులకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఆధార్ లాగే భూములకు భూధార్ కార్డు ఇస్తామన్నారు. రుణాలు కావాలంటే రైతులు ఎలాంటి పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని, ఆన్‌లైన్‌లో వివరాల ఆధారంగా రుణాలు మంజూరవుతాయన్నారు. ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణి స్థానంలో కొత్త చట్టం తెస్తామని హామీ ఇచ్చిన మేరకు భూభారతి చట్టం తెచ్చామన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో అశోక్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, వైస్ చైర్మన్ వెంకన్న, జడ్పీటీసీ మాజీ సభ్యుడు లక్ష్మయ్య, గుమ్ముల మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ మండలం దోమలపల్లిలో అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

భూ సమస్యలకు పరిష్కారాలు

● (తిప్పర్తి, ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారాలు లభించి సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. తిప్పర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ధరణి సమయంలో భూ సమస్యలు పరిష్కారంకాక బాధితులు కార్యాలయాల చుట్టూ తిరిగేవారని అన్నారు. దరఖాస్తుదారులు పౌతి కోసం ఆన్‌లైన్ చేసుకుంటే సంబంధిత తహసీల్దార్ నెల రోజుల వ్యవధిలో ఎలాంటి విచారణ చేయకుండా, ఉంటే ఆ తరువాత దరఖాస్తుదారుడు చేసిన దరఖాస్తు ప్రకారం వివరాలు ఆన్‌లైన్‌లో ఆటోమెటిక్‌గా అప్‌డేట్ అవుతుందన్నారు. భూభారతి చట్టం ద్వారా 90శాతం భూ సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. అసైన్డ్ భూమి ఉండి గతంలోని పాత పాస్‌పుస్తకంలో ఆ భూమి నమోదై ఉంటే విచారణ చేసి ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేస్తామన్నారు. సాదాబైనామాల 5ఎకరాల లోపు రైతులకు వర్తిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ మాట్లాడుతూ, భూభారతి చట్టం ద్వారా రైతులు వారి సమస్యలను పరిష్కరించుకునేందుకు వీలు ఉంటుందన్నారు. రైతులు కొత్త చట్టంపై అవగాహన పెంచుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో అశోక్‌రెడ్డి, తహసీల్దార్ పరశురామ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పాశం సంపత్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఛాయాదేవి, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు పల్లపు వెంకన్న, బత్తిని మట్టయ్య, వాడాల జానయ్య, బైరోజు బ్రహ్మచారి, దాసరి రవీందర్, కిన్నెర అంజి, తదితరులు పాల్గొన్నారు.

వరి కోతలకు యంత్రాల కొరత

- ఆకాశంలో మబ్బులు... ఆందోళనలో రైతులు
- కోత కోయించేందుకు ఆరాటం
- యంత్రాలు లేక ఇక్కట్లు

శాలిగౌరారం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం మండలంలో వరి కోతల సందడి నెలకొంది. గతంలో కూలీలతో వరి కోతలు కోసేవారు. కూలీల కొరత, అధిక కూలితో రైతులు యంత్రాల వైపు మొగ్గుచూపుతున్నారు. అంతే కాక వ్యవసాయం యాంత్రీకరణ నేపథ్యంలో ఐదేళ్లుగా వరి కోత యంత్రాలు ఊపందుకున్నాయి. దీంతో ప్రతీ సీజన్‌లో వరి కోతల సమయంలో యంత్రాల కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సాగు చేసిన భూములన్నీ ఒకేసారి కోతకు రావడం, వాతావరణ నేపథ్యంలో అన్నదాతలు తొందరగా కోతలు చేపట్టి ధాన్యం కాపాడుకోవాలని తాపత్రయపడుతున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట నేల పాలు కాకుండా కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు.



శాలిగౌరారంలో వరి కోస్తున్న యంత్రం

శాలిగౌరారం ప్రాజెక్టు ఆయకట్టులో వ్యవసాయ బావులు, బోర్ల కింద సేద్యం చేసిన వరి పంట ఒకేసారి కోతకు రావడంతో వరి కోత మిషన్లకు డిమాండ్ పెరిగింది. గతంలో బావుల బోర్ల కింద మొదలు, ప్రాజెక్టు, చెరువుల కింద తరువాత సేద్యం చేసే వారు. వరి పంట అంతా ఒకేసారి కోతకు వచ్చేది కాదు. కొన్నేళ్లుగా బావులు, బోర్లు, ప్రాజెక్టు, చెరువుల కింద ఒకేసారి సేద్యం చేస్తుండటంతో వరి కోతలన్నీ ఒకేసారి రావడం, గతానికి భిన్నంగా వరి పంటను ఎక్కువగా సేద్యం చేయడం వల్ల రైతులకు మిషన్లు దొరకక ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం యంత్రాల సంఖ్య పెరిగినా అందరు ఒకేసారి కోతలు ప్రారంభించడంతో యంత్రాల కోసం ప్రయత్నిస్తున్నారు. అడ్వాన్స్ డబ్బులు ఇచ్చేందుకు కూడా సిద్ధమవుతున్నారు. పలు ప్రాంతాల్లో అకాల వర్షాల కురుస్తున్నందున వాతావరణంలో మార్పులు సంభవిస్తున్నాయి. రైతులు ఆకాశం వైపు చూస్తూ దిగులు పడుతున్నారు. వర్షం కురిస్తే కోతలు చేపట్టేందుకు ఆరబెట్టిన పొలాలు మళ్లీ తడిసి ధాన్యం నేలపాలవుతుందని ఆందోళనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎంత తొందరగా వరి కోతలను పూర్తి చేస్తే అంత మంచిదన్న భావనలో యంత్రాల కోసం ఆరాటపడుతున్నారు. గతేడాది వరి కోతకు గంటకు హార్వెస్టర్లకు రెండు వేలు ఉండగా ఈ ఏడాది రూ.2500కు పెంచారు. చైన్ మిషన్‌కు రూ.3వేలు ఉండగా ప్రస్తుతం రూ.3500 పెంచారు. ఈ రేటును రైతులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా యంత్రాలు మాత్రం తొందరగా లభ్యం కావడం లేదని రైతులు పేర్కొంటున్నారు. ఒక పదిహేను రోజుల వరకు యంత్రాల కొరత ఉంటుందని, తర్వాత ఉండదని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

అకాల వర్షాలతో భయంగా ఉంది



వరి పంట అందరికీ ఒకేసారి చేతికి రావడంతో కొద్ది మేర వరి కోత యంత్రాల కొరత నెలకొంది. దీనికి తోడు అకాల వర్షాలు, రోజు మబ్బులు వస్తుండటంతో భయంగా ఉంది. వడగండ్ల వర్షానికి ధాన్యం రాలిపోయి నష్టం వాటిల్లుతుంది. చేతికి వచ్చిన వరి పంట కోయడానికి సిద్ధం కాగానే వర్షం పడితే పొలం ఆరడానికి మళ్లీ వారం రోజులు పడుతుంది. సమయానికి వరి కోయడానికి వరి కోత మిషన్ అందుబాటులో ఉండటం లేదు.

బీసు యాదగిరి, రైతు, శాలిగౌరారం

సన్‌డే మంటలు

- 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- బయటికి వెళ్లేందుకు జంకుతున్న ప్రజలు
- ఇబ్బందులు పడుతున్న వృద్ధులు, పిల్లలు

● 7లో..



భక్తులతో కిక్కిరిసిన ఎల్లమ్మ క్షేత్రం



ఎల్లమ్మ తల్లికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

అమ్మవారికి నాగ సింహహారతి

కనగల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): కనగల్ మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిక్కిరిసింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు ఆలయ ప్రదక్షిణలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సతీమణి రమాదేవి కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాన్ని సందర్శించారు. అమ్మవారికి కుంకుమ అభిషేక పూజలు జరిపించి బోన నైవేద్యాలను భక్తిశ్రద్ధలతో అందజేశారు. అర్చకులు ఆమెకు తీర్థప్రసాదాలు ఇచ్చి వేద ఆశీర్వచనాలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. సాయంత్రం అర్చకులు అమ్మవారికి విశేష అలంకరణ చేసి నాగసింహ హారతి ఇచ్చారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయకమిటీ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఈవో జయరామయ్య పర్యవేక్షణలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

ఆసుపత్రుల్లో ఇక ఆబాస్ హాజరు

- విధుల్లో నిర్లక్ష్యానికి చెక్
- అమలుకానున్న నూతన విధానం

● 6లో..

వాహనాలకు వేలం రేపు

దేవరకొండ, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): సీజ్ చేసిన వాహనాలకు దేవరకొండ ఎక్సైజ్ కార్యాలయంలో ఈ నెల 22న వేలంపాట నిర్వహించనున్నట్లు దేవరకొండ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 22న ఉదయం 10గంటలకు ఎక్సైజ్ కార్యాలయంలో ద్విచక్ర వాహనాలకు రూ.10వేలు, నాలుగు చక్రాల వాహనాలకు రూ.30వేలు డిపాజిట్‌చేసి పేరు నమోదు చేసుకొని వేలంలో పాల్గొనాలని కోరారు.

విద్యుత్ వైర్లు పడి మేకలు మృతి

హాలియా, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): విద్యుత్ వైర్లు తెగి పడి మేకలు మృతి చెందాయి. అనుముల మండలం మారేపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. గ్రామానికి చెందిన అనుముల చిన్న పేరమయ్య నాలుగు మేకలు ఆదివారం సాయంత్రం అకస్మాత్తుగా వీచిన ఈదురుగాలులకు విద్యుత్‌వైర్లు తెగిపడడంతో మృతి చెందాయి. సుమారు రూ.80వేల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు పేరమయ్య కోరారు.

సమస్యల పరిష్కారానికి 'భూభారతి'

'ఆంధ్రజ్యోతి'తో తహసీల్దార్ హరిబాబు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ



ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా గతంలో ఉన్న ధరణి స్థానంలో 'భూభారతి' తీసుకొచ్చింది. గతంలో జరిగిన తప్పులను సరిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మిర్యాలగూడ తహసీల్దార్ హరిబాబు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.

● (ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ రూరల్)

ఆంధ్రజ్యోతి: 'భూభారతి' ద్వారా రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూరుతుంది?

తహసీల్దార్: గతంలో ధరణి తప్పులను సరిదిద్దుకునేందుకు ఆర్డీవోకు అప్పీల్ చేసుకుంటే 'భూభారతి' ద్వారా రైతులకు వెసులుబాటు కలుగుతుంది.

ఆంధ్రజ్యోతి: రైతుల్లో నెలకొన్న అపోహలు తొలగుతాయా?

తహసీల్దార్: భూ సమస్యలు ఏస్థాయిలో ఉన్నా సివిల్ కోర్టుకు వెళ్లాల్సిన అవసరంలేదు. వారసత్వం ద్వారా కుటుంబీకులకు భూమిపై హక్కులను కల్పించేందుకు 30 రోజుల్లో విచారణ చేసి అమలు చేస్తాం. ఒకవేళ చేయకపోయినా ఆటోమేటిక్‌గా సంబంధిత కుటుంబాలకు అర్హత కలిగేలా 'భూభారతి' ద్వారా సమస్య పరిష్కారమవుతుంది.

ఆంధ్రజ్యోతి: భూ ఆధార్ ద్వారా కలిగే ప్రయోజనం ఏంటి?

తహసీల్దార్: భూ ఆధార్ ద్వారా ఒక్కో సబ్ డివిజన్‌కు ఒక్కో యూనిక్ కోడ్ ఇస్తారు. దీనికి ఆధార్ లాగా నెంబర్ ఇస్తారు. తద్వారా రైతుల భూసమస్యలు గుర్తించి పరిష్కార మార్గం సులభతరమవుతుంది.

ఆంధ్రజ్యోతి: భూ వివాదాల్లో రైతులకు ఏ స్థాయిలో పరిష్కార మార్గం లభించనుంది?

తహసీల్దార్: మేజర్‌గా 85 శాతం భూ సమస్యలు ఆర్డీవో, తహసీల్దార్ ద్వారా పరిష్కరిస్తాం. గతంలో సీసీఎల్, కలెక్టర్ ద్వారా పరిష్కరించబడేవి. కోర్టుకు సంబంధించిన ఇనామ్ భూములు, సీలింగ్, అసైన్డ్ తదితర భూసమస్యలు ఆర్డీవో స్థాయిలో పరిష్కరించబనున్నాయి. పహణీలు, రిజిస్టర్ కాని భూములు సమస్యలన్నింటికీ ఆర్డీవో స్థాయిలోనే పరిష్కార మార్గం లభించనుంది.

ముట్టజెప్పందే కాంటా వేయరట హమాలీలు

● ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో హమాలీల చేతి వాటం



ధాన్యం కాంటాలు వేస్తున్న హమాలీలు

ఎండనక... వాననక.. శ్రమించే రైతన్నకు అండగా నిలవాల్సిన హమాలీలు, అధికారులు ఎవరి అవసరాలకు అనుగుణంగా వారు వ్యవహరిస్తున్నారు. దీంతో దిక్కుతోచని స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంతో హమాలీల దందాకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది.

(ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ రూరల్)

మిర్యాలగూడ మండలం అవంతీపురంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన మిర్యాలగూడ, ఆలగడప, తడకమళ్ల పీఏసీఎస్ ధాన్యం కొనుగోలుకేంద్రాల్లో హమాలీల మామూళ్ల దందా నియంత్రించే పరిస్థితులు కనిపించడంలేదు. మూడు కేంద్రాలకు తరలి వచ్చే ధాన్యం తేమ వచ్చేంతవరకు ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యత శాతం వచ్చేవిధంగా ఏర్పాట్లు మార్కెట్‌యార్డులో కల్పించారు.

పెద్ద రాశులకు రూ.4వేల డిమాండ్

మార్కెట్‌లోని కొనుగోలు కేంద్రాలకు చింట్లు, హెచ్‌ఎంటీ ధాన్యాన్ని రైతులు తెస్తున్నారు. మిల్లుల వద్ద చింట్లు రూ.2,300, హెచ్‌ఎంటీలు రూ.2,100 ధర కల్పిస్తుండగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రూ.2320 మద్దతు ధరతోపాటు బోనస్ రూ.500 కల్పిస్తున్నారు. ఈ సందర్భంలో రైతులు తెచ్చిన ధాన్యం రాశులను కాంటాలను వేసే సమయంలో హమాలీలు తమ పనితీరును ప్రదర్శిస్తున్నారు. చిన్నపాటి రాశులకు రూ.1,000 నుంచి రూ.1,500 వరకు, పెద్ద రాశులకు రూ.2వేల నుంచి రూ.4వేల వరకు డిమాండ్ చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ విషయం అధికారులతోపాటు ఇటీవల ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించడానికి వచ్చిన ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మార్కెట్ అధికారులు హెచ్చరించినా హమాలీల తీరులో ఎలాంటి మార్పు లేకపోవడంతోపాటు ఇలాంటివి సర్వసాధారణమే అన్నట్లు హమాలీలు వ్యవహరిస్తుండడం గమనార్హం. రైతుల వద్ద మామూళ్ల దండుకుంటున్న సంగతి గురించి రైతులను పలకరించినప్పటికీ అధికారులు, నాయకులే ఏం చేయలేని పరిస్థితి ఇక్కడ ఉంటే మీరేం చేస్తారంటూ నిస్సహాయ స్థితిలో సమాధానం ఇవ్వడం కేంద్రాల్లో కన్పిస్తోంది. ఇప్పటికైనా హమాలీల చేతివాటం ఆపి, త్వరగా ధాన్యం కాంటాలు జరిగేలా చూడాలని రైతులు వేడుకుంటున్నారు.

రైతులను దోచుకుంటున్నారు



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో హమాలీలు రైతులను నిలువునా దోచుకుంటున్నారు. ధాన్యం తెచ్చి 15రోజులు దాటినా నాణ్యత లేకపోవడంతో ఆరబెట్టుకున్నాం. నాణ్యత పరిశీలన అనంతరం ధాన్యాన్ని కాంటాలు వేయాల్సిన హమాలీలు ధాన్యం రాశులకు మామూళ్లు ఇస్తేనే కాంటా వేస్తామంటూ నా కళ్ల ముందే రైతులను ఇబ్బందులకు గురి చేశారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

కప్పల సోమయ్య, రైతు, నందిపాడు

చర్యలు తీసుకుంటాం

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మార్కెట్ ద్వారా కల్పించాల్సిన సౌకర్యాలను కల్పిస్తున్నాం. రైతుల వద్ద హమాలీలు చేతివాటం ప్రదర్శిస్తూ వసూళ్లకు పాల్పడుతున్న సంగతి మా దృష్టికి వచ్చింది. వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించాం. ఎవరిపైనైనా రైతులు ఫిర్యాదులు చేస్తే సంబంధిత హమాలీపై మార్కెట్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటాం.

రఘుపతిరెడ్డి, గ్రేడ్-1 కార్యదర్శి

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మిర్యాలగూడ అర్బన్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్రగూడెం, మిర్యాలగూడ టౌన్-1 సబ్‌స్టేషన్ల పరిధిలో ఫీడర్ లైన్‌వర్క్ నిర్వహిస్తున్నట్లు వన్‌టౌన్ ఏఈ మహేష్ ఆదివారం తెలిపారు. దీంతో రామచంద్రగూడెం సబ్‌స్టేషన్ పరిధిలోని బంగారుగడ్డ, శ్రీనిధికాలనీ, భాగ్యనగర్, చైతన్యనగర్, తాళ్లగడ్డ, రాంనగర్, ఏడుకోట్లతండా ప్రాంతాల్లో సాయంత్రం 3గంటల నుంచి 4గంటల వరకు, 11కేవీ లైన్ వర్క్ చేపట్టడంతో సాయంత్రం 6గంటల వరకు చైతన్యనగర్, తాళ్లగడ్డ, రాంనగర్ సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా మిర్యాలగూడ సబ్‌స్టేషన్ నుంచి వచ్చే 11కేవీ విద్యుత్ లైన్‌వర్క్ కారణంగా గాంధీనగర్, షాబునగర్, కలాల్‌వాడ, ఎస్‌బీఐ బ్యాంక్ ఏరియాలో విద్యుత్ సరఫరా ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు నిలిపివేస్తున్నట్లు ఏఈ మహేష్ తెలిపారు. గృహ, వాణిజ్య వినియోగదారులు తమకు సహకరించాలని ఆయన కోరారు.

ఎన్‌వైహెచ్‌పీఎస్ జాతీయ కార్యదర్శిగా నాగేశ్వరరావు

మిర్యాలగూడ అర్బన్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): జాతీయ యాదవ హక్కులపోరాట సమితి జాతీయ కార్యదర్శిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన గెండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఆదివారం సంఘం జాతీయ అధ్యక్షుడు రాములు యాదవ్ ఉత్తర్వులు జారీచేశారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

హాలియా, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక సిబ్బంది సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆదివారం హాలియాలోని ప్రధాన వీధుల్లో ఉన్న షాపులలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు పలు సూచనలు చేశారు. అగ్ని ప్రమదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అదేవిధంగా పలు పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందించారు. కార్యక్రమంలో సిబ్బంది ఎమ్.ఎల్లయ్య, ఎమ్.రమేష్, సీహెచ్ రాంరెడ్డి, గోవిందయ్య, నాగరాజు, రాము, మంగయ్య పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసమే సామాజిక వికాసం



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న అనిల్ కుమార్

నాగార్జునసాగర్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): వ్యక్తిత్వ వికాసమే సామాజిక వికాసం అని ఏకే ఫౌండేషన్ చైర్మన్ అనిల్‌కుమార్, సాగర్ సీఐ శ్రీను నాయక్ అన్నారు. ఆదివారం సాగర్ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సాగర్, తిరుమలగిరి(సాగర్), పెద్దవూర పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న సిబ్బందికి ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాస నిపుణుడు విజయ్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు వృత్తిలో ఉత్తమ ప్రతిభను కనబర్చడానికి వ్యక్తిత్వ వికాసం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని పోలీసులు తమ వృత్తిలో నైపుణ్యాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో సాగర్, పెద్దవూర తిరుమలగిరి(సాగర్) ఎస్‌ఐలు సంపత్, వీరబాబు, వీరశేఖర్, మూడు పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న సిబ్బంది పాల్గొన్నారు.

కోటమైసమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

నిడమనూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇండ్లకోటయ్యగూడెం సమీపంలోని కోటమైసమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు ఆది, మంగళ, గురువారాల్లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీ. ఆదివారం కావడం, వివాహాలు తదితర శుభకార్యాలు కూడా ఎక్కువగా ఉండటంతో ఆలయం వద్ద భక్తుల రద్దీ కన్పించింది. ఆలయం వద్ద ఉన్న అన్ని ఫంక్షన్ హాళ్లలో శుభకార్యాలు ఉండటంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. శుభకార్యాలకు హాజరైన ప్రజలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రద్దీ ఎక్కువగా ఉండటంతో తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురయ్యాయి. పూజల్లో ఆలయ చైర్మన్ చెవిటి ఆంజనేయులు, ఈవో సిరికొండ నవీన్, పద్మ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

గుర్రంపోడు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): గుర్రంపోడ్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2007-08 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పించిన నాటి గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లింగారెడ్డి, రాములు, జయప్రకాష్ రెడ్డి, కౌసల్య, కవిత, విజయ, ఝాన్సీ పూర్వ విద్యార్థులు గంగిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, వడ్డెగోని సైదులు గౌడ్, లతీఫ్‌పాషా, అమరేందర్, రవీంద్రాచారి, సురేష్, శివశంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో పంటలకు నష్టం

● ఈదురు గాలులకు కూలిన చెట్లు, విద్యుత్ సరఫరాకు అంతరాయం ● రెండు ఎకరాల్లో నేలవాలిన బొప్పాయి తోట




చింతపల్లి మండలం గొడకొండ్లలో నేలవాలిన బొప్పాయి తోట, కూలిన విద్యుత్ స్తంభాలు

చింతపల్లి, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): అకాల వర్షానికి చింతపల్లి మండలంలోని పలు గ్రామాలు అతలాకుతలమయ్యాయి. ఆదివారం మధ్యాహ్నం వరకు ఎండలు తీవ్రంగానే ఉన్నా..ఒక్కసారిగా ఈదురు గాలులతో కూడిన వాన కురిసింది. గొడుకొండ్ల, వేంకటేశ్వరనగర్, పోలేపల్లిరాంనగర్, వింజమూర్, ఎం.మల్లేపల్లి, సాయిరెడ్డిగూడెం, ఉమ్మాపురం తక్కళ్లపల్లితోపాటు నసర్లపల్లి, నెల్వలపల్లి, కుర్మపల్లిలో కురిసిన వర్షానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యుత్ స్తంభాలు నేలకూలి కరెంట్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గొడకొండ్లకు చెందిన కొత్త మంగమ్మ ఇంటి రేకుల కప్పు ఎగిరిపోయింది.

గొడకొండ్లలో బొప్పాయి తోటకు నష్టం

చింతపల్లి మండలంలోని గొడుకొండ్ల గ్రామంలో గొట్టె పర్వతాలు రెండు ఎకరాల్లో సాగు చేస్తున్న బొప్పాయి తోటకు ఈదురుగాలుల బీభత్సవంతో నష్టం వాటిల్లింది. మధ్యాహ్నం కురిసిన ఈదురు గాలుల వర్షానికి బొప్పాయి చెట్లు నేలవాలాయి.

దేవరకొండలో చిరు జల్లులతో కూడిన వర్షం

దేవరకొండ: దేవరకొండలో ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. ఎండవేడిమికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న మండల ప్రజలు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో కొంత ఊరట చెందారు. వర్షానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

డిండి: డిండి మండలంలో ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం కురిసింది. గోనకోలు గ్రామంలో స్వల్పంగా రాళ్లు పడినప్పటికీ ఈ యాసంగిలో సాగు చేసిన వరిపైరుకు ఎలాంటి నష్టం జరగలేదు. డిండి, గోనకోలు, బొగ్గులదొన, జేత్యతండా, కాల్యతండా, చెర్కుపల్లి, బొలనపల్లి, సింగరాజుపల్లి గ్రామాల్లో వర్షం కురిసింది. అకాలవర్షానికి మండలంలో సాగుచేసిన పంటలకు ఎలాంటి నష్టం జరగకపోవడంతో రైతులు ఊపిరిపీల్చుకున్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి భూమి పూజ



భూమి పూజలో పాల్గొన్న నవీన్‌రెడ్డి

మాడ్గులపల్లి, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఇసుకబావి గూడెం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ విగ్రహ నిర్మాణానికి బీఆర్ఎస్ రాష్ట్ర నేత నిమ్మల నవీన్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగంవల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. ప్రతీఒక్కరు అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జెర్రిపోతుల రాములుగౌడ్, సామ వెంకన్న, మేడి సుందర్‌గౌడ్, రవి, చంద్రశేఖర్, పోతురాజు శ్రీనివాస్, ప్రభాకర్, యాదయ్య, సురేష్ పాల్గొన్నారు.

కల్యాణకానుక అందజేత

దేవరకొండ, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): దేవరకొండ మండలం మైనంపల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి రాంసింగ్ ఐదేళ్లుగా ఆడపిల్ల వివాహ సమయంలో రామన్న కల్యాణ కానుకగా రూ.2016 అందజేస్తున్నారు. ఆదివారం మైనంపల్లి పరిధిలోని తండాలో శంకర్‌నాయక్, రాజీల కుమార్తె అన్విక వివాహం శ్రీరామ్‌తో జరిగింది. మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమిరాంసింగ్‌లు వివాహానికి హాజరై రామన్న కల్యాణకానుకగా అన్వికకు రూ.2016 అందజేసినట్లు తెలిపారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

● బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సాదినేని శ్రీనివాసరావు

మిర్యాలగూడ టౌన్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): రక్తదానం ప్రాణదానంతో సమానమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సాదినేని శ్రీనివాసరావు అన్నారు. దళిత మోర్చా ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని ప్రకృతి వైద్యశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. వేసవిలో రక్తపు నిల్వలు తగ్గుతున్నాయని తెలిసి శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పార్టీ కార్యకర్తలు అవయవ, రక్త, నేత్రదానాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతీఒక్కరు రక్తదానం చేయొచ్చన్నారు. కార్యక్రమంలో సుమన్ భోక్రే, దళిత మోర్చా జిల్లా కార్యదర్శి ఉబ్బపల్లి నాగరాజు, చిలుకూరు శ్యాం, గూడూరు శ్రీనివాసరావు, చెరుపల్లి కరుణాకర్, డాక్టర్ అంజయ్య, బొట్టు శ్రీను, సౌమ్య భోక్రే, రమాదేవి, మదన్‌మోహన్, యాదగిరి, వెంకటేశ్వర్లు, రమణ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాసరావు

క్రీడాభివృద్ధికి పూర్తి సహకారం : బత్తుల



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): క్రీడాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్‌వీఆర్ యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న క్రికెట్ పోటీల పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించి మాట్లాడారు. క్రీడలు మానసిక, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ పోటీలలో పాల్గొనేందుకు సెల్: 9030606522కు ఫోన్‌చేసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నూకల వేణుగోపాల్‌రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, నరేష్ యాదవ్, అశోక్, గోపి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో విఫలం

● మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చింతపల్లి, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం చింతపల్లి మండలంలోని నసర్లపల్లిలో ఓ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అకాలవర్షం కారణంగా గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను గుర్తించి నష్టపరిహారం అందించాలని డిమాండ్‌చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు నేటివరకు రుణమాఫీ పూర్తిస్థాయిలో కాకపోవడంతో అప్పులుచేసి ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.

అభివృద్ధికి మారు పేరు చంద్రబాబు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చిన వ్యక్తి చంద్రబాబు ● అంతటా ఏపీ సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



చంద్రబాబు పుట్టినరోజు కేక్ కట్ చేస్తున్న వడ్డెబోయిన శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అనంతరాములు తదితరులు




దేవరకొండలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు, హాలియాలో సభ్యత్వ కార్డులు అందజేస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): అభివృద్ధికి మారు పేరు చంద్రబాబు నాయుడు అని టీడీపీ పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకోసం అహర్నిషలు పాటుపడే చంద్రబాబు తెలుగు రాష్ట్రాలకు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చాడన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు నసీరుద్దీన్‌బాబా, ఏచూరి అనంతరాములు, చావల వెంకటేశ్వర్లు, రావిరాల నాగేందర్, గర్దాస్ ప్రభాకర్, పోట్ల శంకర్‌రావు, లింగానాయక్, బొల్లెద్దు నవీన్, దాసోజు కాంతాచారి పాల్గొన్నారు. టీడీపీ ఓబీసీ విభాగం ఆధ్వర్యంలో చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్రనేత పోగుల సైదులుగౌడ్, గుంజ బక్కశ్రీను, వేముల రాజు, రామకృష్ణ, బాబు, ఏడుకొండలు, దుర్గారావు. దేశగాని శ్రీను పాల్గొన్నారు.

దేవరకొండ: చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలను దేవరకొండలో టీడీపీ, టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం వయోవృద్ధుల ఆశ్రమకేంద్రంలో కేక్ కట్‌చేసి వృద్ధులకు స్వీట్లు, పండ్లు పంపిణీచేసి మాట్లాడారు. ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసిన ఘనత అప్పటి టీడీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గార్లపాటి శ్రీనివాస్, టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ ఇన్‌చార్జి జర్పుల జగన్‌నాయక్, రాంబాబునాయక్, సీతారాం, అనిల్, మధు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: చంద్రబాబు పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని టీడీపీ నాయకులు వీ.టి.నగర్(గొడుకొండ్ల)లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వస్కుల కృష్ణయ్య, మండల అధ్యక్షుడు ఉప్పల రమేష్, దోటి సంతోష్, పొట్టబత్తుల విజయ్ కుమార్, ఎస్.నరసింహ, శ్రీను, ఎదుల బాలయ్య, సాలయ్య పాల్గొన్నారు.

హాలియా: చంద్రబాబునాయుడు పుట్టిన రోజు వేడుకలను హాలియాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మువ్వా అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం పార్టీ హాలియా మున్సిపాలిటీ అధ్యక్షుడిగా వేముల రామస్వామి, కార్యదర్శిగా ముజ్జా రవిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఉడుతూరి నర్సింహారెడ్డి, బలరాంరెడ్డి, మంద తిరుపతయ్య, వెంకన్న, శ్రీను, రామాంజమ్మ, సతీష్ పాల్గొన్నారు.